# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 121 | విశాఖపట్నం | 1-2-2026 ఆదివారం | చీఫ్ ఎడిటర్ : శ్రీనివాస్ లెక్కల | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 121 | VISAKHAPATNAM | 1-2-2026 SUNDAY | CHIEF EDITOR: SRINIVAS LEKKALA | Pages:8 | Rate: Rs.5/-

Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.

అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9491286902


## నూతన చరిత్రకు కుప్పం నుంచి

# శ్రీకారం చుట్టాం: చంద్రబాబు





**కుప్పం, పతాకం న్యూస్:** నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలో రెండోరోజు పర్యటిస్తున్న సీఎం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. డ్వాక్రా మహిళలకు ఈ–సైకిళు పంపిణీ చేశారు. అనంతరం కుప్పం తులసినాయనపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి మాట్లాడారు. "కుప్పంలో 5,555 ఈ–సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉంటాయి. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్‌తోనే సైకిల్‌కు ఛార్జింగ్ పెట్టుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్ పైసా ఖర్చు లేకుండానే దూసుకెళ్తుంది. సైకిల్‌కు ఓటేశారు అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించాం" అని సీఎం చంద్రబాబు అన్నారు. "సంజీవని ప్రాజెక్టు కుప్పంలో ప్రారంభించాం. అందరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తీసుకొచ్చాం. మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించే బాధ్యత మాది. రాష్ట్రం మొత్తం సంజీవని ప్రాజెక్టును జయప్రదం చేస్తాం. శారీరక వ్యాయామం కోసం ఈ–సైకిల్ వినియోగించాలి. ఈ–సైకిళ్ల ద్వారా పర్యావరణం మెరుగుపడుతుంది. ఈ–సైకిల్ తొక్కడం చాలా సంతోషంగా ఉంది. వీలైనంత వరకు పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. సూపర్ సిక్స్ కార్యక్రమం ఇందులో భాగమే. అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా అభివృద్ధి చేశాం" అని చంద్రబాబు తెలిపారు. "హంద్రీనీవా పూర్తి చేశాం అనంతపురానికి నీళ్లు తెచ్చాం. అన్ని చెరువులు నింపి భూగర్భ జలాశయంగా మారుస్తాం. రాష్ట్ర ఆదాయం పెరగాలి, పేదవాళ్లకు అందాలి. పేదవాళ్ల జీవన ప్రమాణాలు (తరువాయి 2వ పేజీలో)

## కల్తీ నెయ్యి వ్యవహారంలో

# వైసీపీ గుట్టురట్టు: కేశవ్



**అమరావతి, పతాకం న్యూస్:** తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిపారన్న ఆరోపణలపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సంచలన విషయాలు వెల్లడించారు. ఈ కల్తీ వ్యవహారానికి పునాది వేసింది గత వైసీపీ ప్రభుత్వమేనని, ఇందుకు సంబంధించిన స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ఆయన తెలిపారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించారు. 2019లో జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే టీటీడీ నెయ్యి సరఫరా నిబంధనలను అనర్హులకు అనుకూలంగా మార్చారని పయ్యావుల ఆరోపించారు. గతంలో సరఫరాదారులకు ఉండాల్సిన (తరువాయి 2వ పేజీలో)

## శ్రీవారి లడ్డూపై అసత్య ప్రచారాలు

# నమ్మకండి



- సుప్రీం తీర్పుతో నిజాలు బట్ట బయలు కూటమికి బీటలు రాళాయి!
- సీఎం చంద్రబాబుపై సవాలు చేసిన మాజీ మంత్రి
- తిరుమల లడ్డూ వివాదంపై కూటమి ప్రభుత్వానికి చుక్కెదురు!
- చంద్రబాబు సర్కార్ చేసినవి పచ్చి అబద్ధాలు, మోసం,దగా రాజకీయం
- అసత్య ఆరోపణలు తేట తెల్లం
- దోపిడీకి కేరాఫ్ అడ్రస్ కూటమి నేతలు
- లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసింది మీ సర్కార్ కాదా!
- సీఎం చంద్రబాబు,డీప్యూటీ సీఎం పవన్ పై మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు ఘాటు వ్యాఖ్యలు



**మాడుగుల, పతాకం న్యూస్:** మాడుగులలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి సాక్షిగా చంద్రబాబు నాయుడు ఆడిన నాటకం ఈరోజు బట్టబయలైంది. కేవలం రాజకీయ లబ్ధి కోసం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లడం కోసం ఆ పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కూడా వదలకుండా అపవిత్రం చేశారు." ?"ముఖ్యమంత్రి చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ .. జంతువుల కొవ్వు కలిసిందని అడ్డగోలుగా మాట్లాడారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బ తింటే మీకు సంతోషమా? ఈరోజు అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసినా మీకు బుద్ధి రావడం లేదు. సిబిఐ విచారణలో అసలు నిజం తేలిపోయింది.. లడ్డూలో ఎలాంటి అపవిత్ర పదార్థాలు లేవని రుజువైంది."? "ఇప్పటికైనా ఆ అసత్య ప్రచారాలు ఆపండి. ప్రజల దృష్టి మళ్లించడానికి దేవుడిని వాడుకోవడం మానుకోండి. రాష్ట్రం అప్పుల ఆంధ్రగా మారిపోతోంది, పాలనపై దృష్టి పెట్టండి. చేసిన తప్పుకు భక్తులందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని మాడుగుల నియోజవర్గం మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు వైసిపి కార్యకర్తలు డిమాండ్ చేసారు



2లో

**నేడు 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్**

**ఫ్యాటీ లీవర్ సమస్యతో బాధపడుతున్నారా?**



6లో



## దర్జాగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన

# ఓ ప్రైవేటు డాక్టర్!

**సంతబొమ్మాళి, పతాకం న్యూస్:** ఆయనో ప్రైవేటు వైద్యుడు. రెండేళ్ల కిందట కొంత స్థలాన్ని కొనుగోలు చేశాడు. ప్రస్తుతం అక్కడ రియల్ వెంచర్ వేసేందుకుగాను.. ఆ స్థలానికి సమీపంలోని 12 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశాడు. కాలువను సైతం ఆక్రమించి కప్పేయడంతో స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో ముంపు సమస్య తప్పదని వాపోతున్నారు. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే.. సంతబొమ్మాళి మండలం మూలపేటలో పోర్టు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండడంతో.. ఈ ప్రాంతంలో భూముల ధరలు అమాంతం పెరిగిపోయాయి. దీంతో ఇక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయి. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి చెందిన సూపర్ స్పెషాలిటీ వైద్యుడు 2024లో సంతబొమ్మాళి మండలంలోని హెచ్.ఎన్.పేట పంచాయతీ పోతునాయుడుపేట రెవెన్యూ పరిధిలోని ఈస్టుకోస్టు పవర్‌ప్లాంట్ సమీపంలో డీపీఎన్ రోడ్డు పక్కన.. ప్రైవేటు భూమిని కొనుగోలు చేశాడు. ఇక్కడి నుంచి డీపీఎన్ రోడ్డుకు రావాలంటే మధ్యలో 12సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. దీంతో ఆ స్థలాన్ని వైద్యుడు ఇటీవల కబ్జా చేసేశాడు. రియల్ వెంచర్లు వేసేందుకుగాను మొత్తం భూమిని మట్టితో చదును చేయించి.. ఈ ప్రాంతంలో ఉన్న కాలువను సైతం కప్పేశాడు.

ఈ ప్రాంతంలో సెంటు ధర రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలు పలుకుతోంది. దీని ప్రకారం వైద్యుడు కబ్జా చేసిన ప్రభుత్వ స్థలం విలువ రూ.40లక్షలకుపైగా ఉంటుంది. కాగా అధిక వర్షాలు కురిస్తే ఈ ప్రాంతంలో పంటలు ముంపునకు గురయ్యేవి. ప్రస్తుతం రోడ్డు పక్కన కాలువ కప్పేయడంతో ముంపు ముప్పు తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వైద్యుడికి కొంతమంది ఉద్యోగులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## సమగ్ర విచారణ!

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. ఈ ప్రమాదంలో ఆయనతో పాటు ఇద్దరు విమాన సిబ్బంది, పవార్ వ్యక్తిగత భద్రత సిబ్బంది ఒకరు మరణించారు. బుధవారం ఉదయాన్నే జరిగిన ఈ దుర్ఘటన మహారాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతిలో ముంచగా, దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పొగమంచు కారణంగా దారి సరిగ్గా కనపడక పోవడంతో పవార్ ప్రయాణం చేస్తున్న లియర్‌జెట్ 45 విమానంకు రెండు సార్లు ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నించి చివరకు కుప్పకూలిందని చెబుతున్నారు. నేలకు తాకిన విమానం అగ్నిగోళంగా మారడంతో, మృతి చెందిన వారి భౌతిక దేహాలను అతి కష్టం మీద గుర్తుపట్టాల్సి వచ్చింది. తమ విమానంలో సాంకేతిక లోపమేమీ లేదని ఢిల్లీకి చెందిన ఛార్టర్ కంపెనీ విఎస్ఆర్ అధినేత ప్రకటించగా, పౌర విమానయాన శాఖ కూడా దాదాపుగా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ, సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ కూడా వచ్చింది. బిజెపి కూటమికి దూరంగా జరగాలని అజిత్ పవార్ ఆలోచిస్తున్నారంటూ కొంత కాలంగా జరుగుతున్న ప్రచారాన్ని ప్రస్తావిస్తూ వచ్చిన ఈ డిమాండ్ దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ చర్చ జరుగుతుండగానే అజిత్ పవార్ చిన్నాన్న మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శరద్‌పవార్ జరిగింది ప్రమాదమేనని, దానిలో ఎటువంటి రాజకీయాలకు తావు లేదని ప్రకటించారు. నిజానికి శరద్‌పవార్ స్థాపించిన ఎన్‌సిపి లోనే అజిత్‌పవార్ ఎదిగారు. ఆరుసార్లు ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. కుటుంబ, రాజకీయ విన్యాసాల నేపథ్యంలో ఎన్‌సిపి నుండి బయటకు వచ్చినా, చివరకు ఎన్‌సిపిని సొంతం చేసుకుని బిజెపి నేతృత్వంలోని కూటమికి భాగస్వామిగా మార్చినా ఆయన ఉప ముఖ్యమంత్రిత్వ పదవి మాత్రం పదిలంగా ఉండటం విశేషం. ఎప్పటికైనా మహారాష్ట్ర ముఖ్యమంత్రి కావాలన్నది అజిత్ పవార్ కలగా ఆయన సన్నిహితులు చెబుతారు. ఆ విషయం ఎలా ఉన్నప్పటికీ దాదాపుగా నలభై ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో శరద్ పవార్ చాటున ఉన్నా, ఆయనను ధిక్కరించి బయటకు వచ్చి, శత్రువులతో చేతులు కలిపినా, ఎన్‌సిపిని సొంతం చేసుకున్నా ప్రజానీకంలో పట్టు కోల్పోకపోవడం అజిత్‌పవార్ ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఈ ఏడాది జనవరిలో జరిగిన పూనే, పింప్రి-చించ్‌వాడ్ స్థానిక ఎన్నికల్లో శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే, అజిత్ పవార్‌లు కలసి ఉమ్మడి ఎన్‌సిపి ప్రణాళికను విడుదల చేయడం రెండు గ్రూపులు కలయికకు సంకేతంగా నిలిచింది. ఎన్‌సిపి పునరేకీకరణ అవుతుందన్న కథనాలు మీడియాలో వచ్చాయి. ఇప్పుడు ఆయన హఠాన్మరణంతో ఆయన నేతృత్వంలోని చీలిక గ్రూపు భవిష్యత్తు, బిజెపి అనుసరించే వ్యూహాలపై రకరకాల అంచనాలు వెలువడుతున్నాయి. ఈ ఊహాగానాలు ఎలా ఉన్నప్పటికీ ఇటువంటి ఘోర ప్రమాదాల్లో రాజకీయ నాయకులు మరణించడం ఇదే మొదటిసారి కాదు. ముఖ్యమంత్రి హోదాలో వైఎస్ రాజశేఖరరెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో అశువులు బాసిన తీరును తెలుగు రాష్ట్రాల ప్రజానీకం ఇప్పుడప్పుడే మరిచిపోలేరు. 2002లో అప్పటి లోక్‌సభ స్పీకర్, తెలుగుదేశం పార్టీ నేత జిఎంసి బాలయోగి మరణం కూడా ఇటువంటిదే! 1980లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ, 2001లో సీనియర్ కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా, ఇలా చెప్పుకుంటూ పోతే ఈ తరహా ప్రమాదాల్లో మరణించిన ప్రముఖుల జాబితా చాలానే ఉంది! ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి చేయడమూ, విచారణలు నిర్వహించి చేతులు దులుపుకోవడమూ మామూలే! తాజా ప్రమాదం తరువాత దేశీయ విమాన సేవల నియంత్రణ, ప్రైవేట్ ఛార్టర్ ఆపరేటర్ల పర్యవేక్షణ వ్యవస్థలపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో డిజిసిఎ, సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో ఇప్పటికే విచారణ ప్రక్రియ ప్రారంభమైంది. ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డులను సేకరించి దర్యాప్తు జరుపుతున్నారు. విచారణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలి. భవిష్యత్తులోనైనా ఇటువంటి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలి.

## నేడు 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు (ఫిబ్రవరి 1న) పార్లమెంటులో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈసారి బడ్జెట్‌లో వృద్ధి వేగాన్ని కొనసాగిస్తూనే, సంక్షేమ పథకాలకు, ఆర్థిక క్రమశిక్షణకు మధ్య ప్రభుత్వం సమతుల్యత పాటించనుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రక్షణ, మౌలిక సదుపాయాలు, మూలధన వ్యయం, విద్యుత్, అందుబాటు ధరల్లో గృహ నిర్మాణం వంటి రంగాలకు ప్రాధాన్యత ఇవ్వవచ్చని భావిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో దేశీయ వృద్ధి లక్ష్యాలకు, ద్రవ్యలోటు నియంత్రణకు మధ్య బడ్జెట్ ఒక చక్కటి సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. ప్రభుత్వం ఇప్పటికే ఆర్థిక క్రమశిక్షణ మార్గంలో స్థిరంగా పయనిస్తోంది. కోవిడ్ సమయంలో 9.2 శాతంగా ఉన్న ద్రవ్యలోటును 2026 ఆర్థిక సంవత్సరానికి 4.4 శాతానికి తగ్గించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈ మార్గం నుంచి ప్రభుత్వం పెద్దగా పక్కకు వెళ్లకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంలో ఇది 15వ బడ్జెట్ కాగా, నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి రికార్డు సృష్టించనున్నారు. గత బడ్జెట్‌లో మధ్యతరగతి వినియోగాన్ని పెంచేందుకు పన్ను రాయితీలపై దృష్టి సారించగా, ఈసారి వినియోగాన్ని ప్రోత్సహించే విధానం పరిమితంగానే ఉంటుందని తెలుస్తోంది. వ్యూహాత్మకంగా ముఖ్యమైన రంగాల్లో మూలధన వ్యయాన్ని పెంచడంపైనే ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించవచ్చని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. పెట్టుబడిదారులు ప్రభుత్వ రుణాల వివరాలు, ద్రవ్యలోటు లక్ష్యాలు, కొత్త అప్పుల ప్రణాళికలపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వే 2025-26, వచ్చే ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.8% నుంచి 7.2% మధ్య ఉండవచ్చని అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 7.4% కంటే కొంచెం తక్కువ. బడ్జెట్ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, ఫిబ్రవరి 1 ఆదివారం అయినప్పటికీ స్టాక్ ఎక్స్ఛేంజీలలో పూర్తిస్థాయి ట్రేడింగ్ నిర్వహించాలని నిర్ణయించారు.

## అంబటిపై మంత్రి ఆనం ఫైర్



**అమరావతి, పతాకం న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంబటి వ్యాఖ్యలు అత్యంత అనుచితంగా, బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తిపై బూతు మాటలతో దూషణలకు దిగడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. అంబటి రాంబాబు తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకుని, ముఖ్యమంత్రికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మంత్రి ఆనం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు హద్దులు దాటితే ప్రజలు ఏమాత్రం సహించరని హెచ్చరించారు. ప్రజాప్రతినిధులు తమ మాటల పట్ల సంయమనం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉన్న ఇలాంటి వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేసేటప్పుడు హుందాతనాన్ని పాటించడం అందరి బాధ్యత అని ఆయన సూచించారు.

## నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దుతాం: నారాయణ



**నెల్లూరు, పతాకం న్యూస్:** జిల్లా అభివృద్ధికి మరో అడుగు పడింది. నెల్లూరులో ఎండ్ టు ఎండ్ రోడ్ల పనులకు రూ.11 కోట్ల 75 లక్షలు మంజూరైనట్లు మంత్రి నారాయణ తెలిపారు. రూ.1.07 కోట్లతో చేపట్టిన తొలి విడత రోడ్డు పనులకు మంత్రి శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం రామిరెడ్డి కాలువ ఆధునికీకరణ పనులను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. నెల్లూరును కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు మొత్తం రూ.11 కోట్ల 75 లక్షలతో ఎండ్ టూ ఎండ్ రోడ్ల పనులు చేపట్టామని తెలిపారు. 96 ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతున్నాయని.. మార్చి ఆఖరుకల్లా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చామని పేర్కొన్నారు.నగరంలో శుభ్రత పెంపొందించేందుకు 28 స్వీపింగ్ మిషన్లను కేటాయించామని, రూ.20 కోట్లతో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి నారాయణ వివరించారు. ముంపు ముప్పు నుంచి నెల్లూరును తప్పించేందుకు మాస్టర్ ప్లాన్‌తో ముందుకెళ్తున్నామని.. నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా రామిరెడ్డి కాలువ ఆధునికీరణ పనులను చేస్తున్నామని.. ఎవరికైనా నష్టం జరిగితే వెంటనే ప్రత్యామ్నాయం చూపిస్తామని తెలిపారు. అయితే కొంతమంది దీన్ని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిని అడ్డుకునే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని, కుట్ర రాజకీయాలను తిప్పికొట్టాలని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## విశాఖ ఎంపీకి జీవీఎంసీ కౌన్సిల్‌ను తాకట్టు పెట్టిన కూటమి : వామపక్ష నేతలు




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖ ఎంపికి జివిఎంసి కౌన్సిల్ ను కూటమి తాకట్టు పెట్టిందంటూ ... శనివారం విశాఖ జివిఎంసి మెయిన్ గేటు వద్ద సిపిఐ(ఎం) నేతలు నిరసన దీక్ష చేపట్టారు. గీతం యాజమాన్యం, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ కబ్జా చేసిన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలకవర్గం ఏకపక్షంగా క్రమబద్ధీకరించడానికి కౌన్సిల్ ఆమోదించిందని, ఆ ప్రకటనను ఖండిస్తూ ఈరోజు సిపిఐ కార్పొరేటర్ ఏజే స్టాలిన్, సిపిఎం కార్పొరేటర్ బి.గంగారావులు కలిసి జీవీఎంసీ మెయిన్ గేటు వద్ద నిరసన దీక్ష.నిర్వహించారు.

## ఏలూరు జిల్లాలో మరోసారి పెద్దపులి కలకలం.. రెండు దూడలపై దాడి



**ఏలూరు, పతాకం న్యూస్:** ఏలూరు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్దపులి సంచారం స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. పోలవరం ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో పులి సంచరిస్తోండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పోలవరం మండల పరిసర ప్రాంతంలో పెద్దపులి మళ్లీ పంజా విసిరింది. గత కొన్ని రోజులుగా అటవీ ప్రాంత సరిహద్దుల్లో సంచరిస్తున్న పులి.. తాజగా ఇటుకలకోట గ్రామం వద్ద జనావాసాల్లో ప్రవేశించి ఆరుబయట కట్టేసి ఉన్న రెండు లేగదూడలపై దాడి చేసి చంపేసింది. దీంతో పశువుల కాపరులు, దూడల మృతదేహాలను చూసి షాక్‌కు గురయ్యారు. పులి దాడిచేసిన తీరును బట్టి.. దానిని పెద్దపులిగా భావిస్తున్నారు స్థానికులు.

(మొదటిపేజీ తరువాయి)

## శ్రీకారం చుట్టాం: చంద్రబాబు

పెరిగి ఆనందంగా ఉండాలి. ఒక సంకల్పంతో సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తున్నాం. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. కుప్పం నియోజకవర్గానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. మన పిల్లలు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. భవిష్యత్తులో ఇంటినుంచే పనిచేసే అవకాశాలు పెరుగుతాయి. ఇప్పుడు కష్టపడి పనిచేయాల్సిన అవసరం లేదు అంతా స్మార్ట్ వర్క్‌తో పని అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

"కుప్పంలో 5,555 ఈ-సైకిళ్లు పంపిణీ చేసి చరిత్ర సృష్టించాం. గిన్నిస్ రికార్డు వచ్చిందని కాదు రాబోయే రోజుల్లో మరిన్ని ప్రయోజనాలు ఉండాలి. నూతన చరిత్రకు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాం. ఇంటిపై ఉత్పత్తయ్యే విద్యుత్ తోనే సైకిల్‌కు ఛార్జింగ్ చేసుకోవచ్చు. ఈ సూపర్ సైకిల్ ఒక్క పైసా ఖర్చు లేకుండా ఎక్కడికైనా దూసుకెళ్తుంది. సైకిల్‌కు ఓటు వేశారు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించాం. తప్పులు చేసిన వాళ్లకు నిద్ర రాదు, వాళ్లు చేసిన తప్పులే వెంటాడుతుంటాయి. నిద్ర చాలా ముఖ్యం మంచి చేస్తే సుఖంగా నిద్రపడుతుంది. శరీరానికి కొంత వ్యాయామం కూడా అవసరం. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకుంటూ ఉంటాను. అనునిత్యం నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు చేస్తుంటాను."అని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు శివపురం నుంచి ప్రజావేదిక వరకు ఈ-సైకిళ్ల ర్యాలీ చేపట్టారు. 35 వేల రూపాయల విలువైన ఎలక్ట్రిక్ సైకిళ్లను 11 వేల రూపాయల రాయితీపై లబ్ధిదారులకు అందించారు. ఒకేరోజు 5,555 ఈ-సైకిళ్లను పంపిణీ చేసిన సీఎం కొనుగోలుదారులతో కలిసి తన సొంతింటి నుంచి ప్రజావేదిక వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చంద్రబాబు పాల్గొని దాదాపు 4 కి.మీ ఈ-సైకిల్‌పై వచ్చారు. 5,555 ఈ-సైకిళ్ల పంపిణీ చేపట్టి చిత్తూరు జిల్లా గిన్నిస్ రికార్డు సాధించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు ప్రకటించారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు పత్రాన్ని చిత్తూరు జిల్లా కలెక్టర్ అందుకున్నారు.

## వైసీపీ గుట్టురట్టు: కేశవ్

రూ.250 కోట్ల టర్నోవర్‌ను రూ.150 కోట్లకు, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి తగ్గించి కల్తీకి తలుపులు తెరిచారని విమర్శించారు. 2022లోనే నెయ్యి నాణ్యతపై అనుమానంతో మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కి పంపగా, అందులో జంతు అవశేషాలున్నట్లు నివేదిక వచ్చిందని తెలిపారు. కానీ, నాటి టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి ఆ నివేదికను తొక్కిపెట్టి భక్తుల మనోభావాలతో ఆడుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో సుమారు రూ.240 కోట్ల అవినీతి జరిగినట్లు ప్రాథమికంగా తేలిందన్నారు. నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న ఈ కల్తీ కథలో కీలక వ్యక్తి అని, అతడు లీటరుకు రూ.25 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు సిట్ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. చిన్న అప్పన్న ఖాతాకు నేరుగా రూ.4 కోట్లు బదిలీ అయ్యాయని, దీని వెనుక ఉన్న పెద్ద తలలు ఎవరో తేలాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో టీటీడీ ప్రక్షాళన చేపట్టామని పయ్యావుల వివరించారు. నెయ్యి నమూనాలను నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్‌కు పంపగా, అందులో జంతువుల కొవ్వు కలిసినట్లు శాస్త్రీయంగా నిర్ధారణ అయ్యిందని తెలిపారు. సిట్ చార్జ్‌షీట్‌లోని 35వ పేజీలో కూడా ఈ విషయం స్పష్టంగా ఉందని చెప్పారు. ఇంత స్పష్టమైన నివేదికలు ఉండగా, వైసీపీ నేతలు తమకు క్లీన్‌చిట్ వచ్చిందంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. "దేవుడి విషయంలో తప్పు చేసి పశ్చాత్తాపం లేకుండా సంబరాలు చేసుకుంటున్నారు. మీకు జైలు , బెయిళ్లు కొత్త కాదు, వాటిపై సంబరాలు చేసుకోండి కానీ, స్వామివారి విషయంలో అబద్ధాలు ఆడకండి" అని పయ్యావుల హితవు పలికారు. తిరుమల పవిత్రతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఈ వ్యవహారంలో దోషులు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన నుంచి తిరిగి వచ్చాక, ఈ అంశంపై ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

# స్నాతకోత్సవ పట్టాతో 'ఫైజర్' ఉద్యోగాలు




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాత ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా, గీతం విశ్వవిద్యాలయంతో కలసి నిర్వహిస్తున్న బిఎస్సి కెమిస్ట్రీ కోర్సును పూర్తిచేసిన 118 మంది విద్యార్థినులకు ప్రత్యేక స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. స్నాతకోత్సవ పట్టాతో పాటు అందరికీ ఫైజర్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించారు. మూడేళ్ల క్రితం ఫైజర్ అటానమస్ టీమ్స్ (ప్యాట్) పేరిట ప్రత్యేక బిఎస్సి కెమిస్ట్రీ కోర్సును గీతంలో ప్రారంభించి, ప్రవేశం పొందిన బాలికలకు ఉద్యోగంతో పాటు డిగ్రీ పూర్తి చేసేంతవరకు ఫైజర్ కంపెనీ సహాయం అందించింది. గీతం ప్రత్యేక స్నాతకోత్సవంలో ఫైజర్ విశాఖ అధిపతి మురళీధర శర్మ మాట్లాడుతూ 175ఏళ్ల చరిత్ర గల ఫైజర్ సంస్థ ప్రపంచ ఫార్మశీ రంగంలో 5వ స్థానంలో ఉందన్నారు.. గీతంతో కలసి నిర్వహిస్తున్న బిఎస్సి కెమిస్ట్రీ కోర్సులో గ్రామీణ బాలికలకు అవకాశం కల్పించి, విద్యానంతరం ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. కోర్సు పూర్తిచేసిన విద్యార్థినులను అభినందించారు. గీతంలో విద్యాసౌకర్యాలు ప్రపంచస్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు. గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ పారిశ్రామిక అవసరాలను తగ్గట్టుగా కోర్సుల రూపకల్పనతోపాటు బాలికా విద్యకు ఫైజర్ సంస్థ ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయమన్నా గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్, కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ పి.మురళీధర్, ఫైజర్ సీనియర్ అధికారులు విజయదత్తాత్రేయ మహజన్, కె.రవిచంద్ర, పీపుల్ ఎక్స్‌పీరియన్స్ సీనియర్ డైరక్టర్ టి.రవికిరణ్, ప్యాట్ కోఆర్డినేటర్ డాక్టర్ మురళీధర్, మేనేజర్ డి.అచ్యుతకుమార్ పాల్గొన్నారు.

# ఏకపక్షంగా కట్టబెట్టారు

**'గీతం'కు 54.79 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ, బదలాయింపు**




**వివాఖపట్నం, పతాకం న్యూస్:** విశాఖలోని గీతం యూనివర్సిటీకి 54.79 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరణ, బదలాయింపు చేస్తూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి) కౌన్సిల్ సమావేశంలో అధికార పక్షం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంది. తద్వారా అధికార పార్టీ ఎంపి శ్రీభరత్‌కు భారీ లబ్ధి చేకూర్చింది. ప్రజల, మేధావుల, ప్రతిపక్షాల అభ్యంతరాలను బేఖాతరు చేసింది. అజెండా నుంచి ఈ అంశాన్ని తొలగించాలని జివిఎంసి ముందు ప్రతిపక్షాలు ఆందోళనకు దిగినా, కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు డిమాండ్ చేసినా పట్టించుకోకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. 'గీతం'కు భూములను దోచిపెట్టడాన్ని ప్రజలు, మేధావులు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా చంద్రబాబు డైరెక్షన్‌లో 'కూటమి' కార్పొరేటర్లు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. పోలీస్ పహారా, ఉద్రిక్తతల నడుమ జరిగిన జివిఎంసి కౌన్సిల్ సర్వసభ్య సమావేశం శుక్రవారం రణరంగంగా మారింది. మేయర్ సహా పలువురు 'కూటమి' కార్పొరేటర్లు తమపై దాడికి దిగారని ప్రతిపక్ష వైసిపి కార్పొరేటర్లు ఆరోపించారు. గీతం ప్రైవేటు యూనివర్సిటీకి ప్రభుత్వ భూములను కట్టబెట్టడమే లక్ష్యంగా సాగిన ఈ సమావేశానికి ఎన్నడూ లేనివిధంగా మీడియాను అనుమతించలేదు. గందరగోళం, పోలీసుల పహారా మధ్యే మేయర్ పీలా శ్రీనివాసరావు అజెండాలోని గీతం ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణతో సహా 15 అంశాలను ఆమోదిస్తున్నట్లు ఏకపక్షంగా ప్రకటించి సభను ముగించారు. జివిఎంసి సర్వసభ్య సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన జివిఎంసి పర్యవేక్షక ఇంజనీరు గుమ్మిడి గోవిందరావుకు, భీమిలి జోన్ రెండో వార్డ్ కార్పొరేటరు గాడు చిన్ని కుమారి లక్ష్మి భర్త అప్పలనాయుడుకు కౌన్సిల్ సభ్యులు, అధికారులు మౌనం పాటించి నివాళులు అర్పించారు. తదుపరి సమావేశం ప్రారంభమైంది. గీతం యూనివర్సిటీ భూముల క్రమబద్ధీకరణ అంశం అజెండాలో చేర్చడంపై ప్రతిపక్ష సిపిఎం, సిపిఐ, వైసిపి కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారికి, 'కూటమి' కార్పొరేట్లకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. వైసిపి కార్పొరేటర్లు, కూటమి కార్పొరేటర్లు పరస్పరం ఘర్షణకు దిగడంతో వారిలో కొంతమంది కార్పొరేటర్లకు గాయాలయ్యాయి. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ 'ప్రజాస్వామ్య దేవాలయం వంటి కౌన్సిల్ హాలులో ప్రతిపక్షాలు రౌడీల్లా వ్యవహరించడం దారుణం. నాపై దాడికి ప్రయత్నించడం, కుర్చీని లాక్కోవడం వంటి చర్యలు విశాఖ నగర చరిత్రలో నల్ల అక్షరాలతో మిగిలిపోతాయి' అని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్సీ బత్స సత్యనారాయణ, వైసిపి కార్పొరేటర్లు స్పందిస్తూ, రూ.5 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను గీతం సంస్థకు కట్టబెట్టే ప్రయత్నాలను తాము అడ్డుకున్నందుకే తమపై దాడులు చేయించారని ఆరోపించారు. మీడియాను రాకుండా చేయడం వెనుక పెద్ద కుట్ర ఉందని, కౌన్సిల్ నిర్ణయంపై కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు.

# ఏయూ ప్రగతిలో మీడియా సహకారం కీలకం



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** విశ్వవిద్యాలయం ప్రగతిలో మీడియా సహకారం కీలకమని ఎయు వైస్ఛాన్సలర్ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. ఎయు జిఎంఆర్ స్మార్ట్ సెమినార్ హాల్‌లో మీడియాతో మాట్లాడుతూ, విశ్వవిద్యాలయ ప్రగతికి సూచనలు, సలహాలను స్వీకరించారు. విలువైన వాటిని ఆచరణలో చూపుతామన్నారు. ఎయు ప్రగతికి మీడియా సహకారం, తోడ్పాటు ఎంతో అవసర మన్నారు. ఎయు పూర్వవిద్యార్థులు మీడియా రంగంలో సేవలు అందించడం సంతోష దాయక మన్నారు. శతాబ్ది ఉత్సవాలలో విజన్ డాక్యుమెంట్ రూపకల్పన, మౌలిక వసతులు, అవుట్‌రీచ్, గ్రామీణ అనుసంధానం తదితర కార్యక్రమాలను నిర్వహించిన విధానాన్ని వివరించారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలతో అనుబంధ కళాశాలల అధ్యాపకుల సామర్థ్యాల పెంపునకు చేస్తున్న చర్యలను వివరించారు. పూర్వవిద్యార్థులతో విశ్వవిద్యాలయానికి అనుబంధం, వారి సేవలను విభిన్న రంగాలలో వినియోగించుకోవడానికి ప్రత్యేకంగా ఆలుమ్ని వ్యవహారాల డీన్‌ను ఏర్పాటుచేశామన్నారు. పరిశ్రమలు, పరిశోధన కేంద్రాలతో చేసుకున్న అవగాహన ఒప్పందాలు, వాటి అమలు, ఎయు శతాబ్ది ఉత్సవాల నిర్వహణ, సవాళ్లు, అవకాశాలు, బలాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొని విశ్వవిద్యాలయం అభ్యున్నతికి దోహదపడే విధంగా సూచలను అందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, డీన్ అవుట్ రీచ్ ఆచార్య కె.రమాసుధ, అసోసియేట్ డీన్ మీడియా బాండింగ్ ఆచార్య ఎన్. సాల్మన్ టెన్నీ, ప్రిన్సిపాల్స్, డీన్లు పాల్గొన్నారు.

# ఎంపీ భరత్‌ను అనర్హునిగా ప్రకటించాలి




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ప్రజా ప్రాతినిధ్య యాక్ట్ 1951 లోని ఆఫీస్ ఆఫ్ బెనిఫిట్స్ నిబంధనలకు విరుద్ధంగా తమ అధికారాలను ఉపయోగించి ఆక్రమించిన ప్రభుత్వ భూమిని పొందడానికి ప్రయత్నిస్తున్న గీతం అధినేత, విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్ ను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హునిగా ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో ఆక్రమించిన 54.79 ఎకరాలు ఎంపీకి అప్పగించడానికి చట్ట విరుద్ధంగా, అప్రజాస్వామికంగా జీవీఎంసీ కూటమి పాలకవర్గం తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించిందని తెలిపారు. శనివారం అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం, సిపిఎం విశాఖపట్నం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.పద్మతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జివిఎంసిలో చర్చ లేకుండా, మీడియాను లోపలకు అనుమతించకుండా, విపక్షాలపై భౌతిక దాడులు చేసి తీర్మానం ఆమోదిస్తున్నట్లు మేయర్ ఏకపక్షంగా ప్రకటించడం ప్రజాస్వామిక స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. గీతం ఆక్రమించిన భూమి ఆ సంస్థకు కట్టబెట్టేందుకు చేసిన జివిఎంసి తీర్మానాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఆదర్శంగా ఉండాల్సిన ఎంపి శ్రీ భరత్ ఆక్రమించిన భూమిని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ఎస్సి, ఎస్టీ, పేదలకు ఫీజు రాయితీగాని, ఉచిత విద్య సదుపాయం కల్పించని వ్యాపార సంస్థ గీతంకు ప్రభుత్వ భూమి ఇవ్వడం సరికాదన్నారు. నగరంలోని ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని బతుకుతున్న 1లక్షా 40 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎంఒయులు చేసుకొని పరిశ్రమలు పెట్టని కంపెనీ సంస్థ చేతుల్లోని వున్న భూములను పేదలకు ఇవ్వాలన్నారు. రుషికొండ వద్ద అదానీకి కేటాయించిన 400 ఎకరాల భూమి వెనక్కు తీసుకోవాలన్నారు. ఇప్పటికే భూములు తీసుకొని పరిశ్రమలు పెట్టని సంస్థ లపై తీసుకున్న చర్య ఏంటని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పేరుతో విశాఖ నగరాన్ని రియల్ ఎస్టేట్ డన్ గా మార్చుతున్నారు తప్ప స్థానికులకు ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవడంలేదన్నారు. బడా కంపెనీలకు వంద శాతం రాయితీలు చెల్లించిన ప్రభుత్వం, ఎస్సి, ఎస్టీలు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఇలకు రాయితీలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతోందని అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక విధానం రాష్ట్రాభివృద్ధికి తోడ్పడదని తెలిపారు. గత మూడు నెలల్లో లక్ష కోట్లు పెట్టుబడులు వెనక్కు ఎందుకు వెళ్లిపోయాయో ప్రధాని మోడీ ప్రకటించాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరించి, ప్రభుత్వ భూములను విదేశీ కంపెనీలకు కేటాయించడం దేశభక్తులెవరూ చేయరని ఎద్దేవాచేశారు.

# చాగంటి ప్రవచనాలు జరిగే స్థలం పరిశీలన



**నక్కపల్లి, పతాకం న్యూస్:** రాష్ట్రం హోం మంత్రి వంగలపూడి అనిత బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును కలిసి ఉపమాకలో ప్రవచనాలు చేయాలని కోరారు. ఆ మేరకు వారు స్పందించి ఫిబ్రవరి 4వ తేదీన రానున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్థానిక నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో స్థల పరిశీలన చేశారు. వంగలపూడి అనిత ఆహ్వానం మేరకు పిబ్రవరి 4న సాయంత్రం 4గంటలకు ఉప్మాక శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కార్యక్రమం కోసం స్థలపరిశీలన చేసి కార్యక్రమం జయప్రదం చేయడం కోసం నాయకులు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మాజి జడ్పీటీసీ సభ్యులు కొప్పిశెట్టి కొండబాబు,ఆలయ ఇన్స్పెక్టర్ కుర్మేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్లు కొప్పిశెట్టి బుజ్జి,దార్ల కృష్ణ, సత్య ,టీడీపీ నాయకులు ఏరిపిల్లి అప్పలరాజు, తోలేటి శ్రీను, ఏడిద శ్రీను పాల్గొన్నారు.

# నేడు కేసీఆర్ సిట్ విచారణ... రాష్ట్రవ్యాప్త నిరసనలకు కేటీఆర్ పిలుపు

**హైదరాబాద్, పతాకం న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నారని బీఆర్ఎస్ రేపు రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. ఆదివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా శాంతియుత ఆందోళనలు చేపట్టాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు సూచించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వం దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని, ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తీరును నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు శాంతియుతంగా చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



**అనంతగిరి, పతాకం న్యూస్:** సమిద స్వచ్ఛంద సంస్త ఆధ్వర్యంలో తుని ఏరియా హాస్పిటల్ నందు గల ఏ ఆర్ టి సెంటర్ లో మందులు తీసుకుంటున్న 57 మంది ఎయిడ్స్ బాధితులకు సమిద స్వచ్ఛంద సంస్థ పౌష్టికాహారం పంపిణీ చేసింది.. దీనిలో భాగంగా బియ్యం, కూరగాయలు, పండ్లు, బిస్కెట్లు, వేరుశనగ చక్కిలు అందజేశారు. ఈ కార్యక్రమమునకు తుని ఏరియా హాస్పిటల్ రీజినల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ హేమలత, ఏ ఆర్ టి కౌన్సిలర్ వెంకటలక్ష్మి మరియు ఐ సి టి సి కౌన్సిలర్ లక్ష్మి, ఎల్ టి రామ్మోహన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సమిద స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి డి వీరభద్రరావు పాల్గొని ఎయిడ్స్ రోగులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ముఖ్యంగా మందులు సక్రమంగా వాడాలని ఎలాంటి అపోహలకు పోవద్దని ఏదైనా సమస్య ఉంటే ఆసుపత్రిలో కౌన్సిలర్ గల ఏ ఆర్ టి కౌన్సిలర్ వెంకటలక్ష్మి, లేక సమిద ప్రాజెక్టు యూనిట్ సిబ్బందితో సంప్రదించి సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. జీవితంపై ఆశతో బ్రతకాలని,మనో ధైర్యాన్ని కోల్పోకుండా జీవించాలని తెలియజేశారు. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత ఉండే విధంగా చూసుకోవాలని వివరించారు. అనంతరం ఎయిడ్స్ బాధితులకు ఆర్ఎంవో మరియు సూపరిండెంట్ చేతుల మీదుగా పౌష్టికాహారం పంపిణీ వేశారు . ఈ కార్యక్రమంలో సమిద సంస్థ ప్రోగ్రాం యూనిట్ మేనేజర్ వరహాలు బాబు, ఇతర సిబ్బంది కర్రీ నాగేశ్వరరావు, అశ్విని, నాగదుర్గ, మరియు సమిద సంస్థ వాలంటీర్లు అయిన జే.రామారావు,ఎం. వెంకట రమణ, ఎం. సతీష్ కుమార్, జే.సాయి టి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పునరావృతం చేయాలి



**అనంతగిరి, పతాకం న్యూస్:** అనంతగిరి మండలంలో టోకూరు పంచాయతీ దొరగుడ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉపాధి హామీ చట్టం పునవృదరణ చేసే వరకు కేంద్రం పై పోరాటం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ సందర్భంగా కిల్లో మోస్య గెమ్మెల దేవాన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు చెయ్యాలని కుట్ర లో భాగంగా జీ రాం జీ పేరు మార్పు చేశారని తెలిపారు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పునవృదరణ చెయలని ప్రజలు పోరాటం చెయలని పిలుపునిచ్చారు కేవలం మహాత్మాగాంధీ గారు మీదా దురుద్దేశం తోనే పేరు మార్పు చేశారని విమర్శించారు ఈకార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి గెమ్మెల భీమరాజు సీపీఎం నాయకులు మల్లన్న పండన్న సునిల్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ధారమఠం ఆలయానికి కాసుల పంట

## వివిధ విభాగాల వేలంలో పోటాపోటీ



**గొలుగొండ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం పాత మల్లంపేట శివారు స్థానిక ధారమఠం దేవస్థానంలో వివిధ విభాగాలకు సంబంధించిన బహిరంగ వేలం పాటలు అధికారుల పర్యవేక్షణలో అత్యంత పారదర్శకంగా నిర్వహించబడ్డాయి. దేవస్థాన ఇన్‌స్పెక్టర్ ఉమాదేవి,సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి మరియు కార్యనిర్వహణాధికారి (ఈఓ) సమక్షంలో జరిగిన ఈ వేలం ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఆలయానికి ప్రధాన ఆదాయ వనరులైన లడ్డు ప్రసాదం విక్రయం,భక్తుల తలనీలాలు,కొబ్బరిచెక్కల సేకరణ మరియు వాహనాల పార్కింగ్ విభాగాలకు వేలం నిర్వహించగా,వేలం దారులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడి పాటలు పాడారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి మొత్తం రూ. 1,13,400 రూపాయల ఆదాయం లభించినట్లు అధికారులు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గెడ్డం ఆనంద్, దేవాలయం అర్చకుడు భూషణం,పోతిన లోవరాజు పాల్గొని వేలం ప్రక్రియను పరిశీలించారు. వేలం దారులతో పాటు స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవస్థాన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి పనులకు మరియు భక్తుల సౌకర్యార్థం వినియోగిస్తామని అధికారులు తెలిపారు.

# అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలి

**అమరావతి, పతాకం న్యూస్:** వైసీపీ నేత అంబటి రాంబాబుపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీ.. రాజకీయ పార్టీనా? లేక రౌడీల పార్టీనా? అంటూ ప్రశ్నలు సంధించారు. అంబటి రాంబాబు వ్యవహారం హద్దులు దాటిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబుపై అంబటి ఉపయోగించిన భాష.. సభ్య సమాజం తలదించుకునేలా ఉందని, అతడికి సంస్కారం లేదనడానికి ఇది నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు ఇప్పటికే అంబటి ప్రవర్తన గురించి తెలుసని.. కానీ ఇంత అప్రాచ్యుడని రాష్ట్ర ప్రజలకు తెలియదన్నారు. చంద్రబాబు లాంటి నాయకుడిపై అశ్లీల పదజాలం ప్రయోగించినా.. ఆయన స్థాయిని ఏమాత్రం తగ్గించలేరని వర్ల రామయ్య అన్నారు.

## లేబర్ కమిషనర్ ఆదేశాలు పాటించాలి - ఉక్కు ప్రధాన పరిపాలన భవనం వద్ద స్టీల్ సిఐటియు ధర్నా




**గాజువాక, పతాకం న్యూస్:** విశాఖ స్టీ ల్ కార్మికులకు ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించడాన్ని రీజనల్ లేబర్ కమిషనర్ తప్పు పట్టి స్టీల్ యాజమాన్యానికి పూర్తి జీతాలు సకాలంలో చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను స్టీల్ యాజమాన్యం తక్షణమే అమలు చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ కార్మికులకు పూర్తి జీతాలు సకాలంలో చెల్లించాలని, ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించే సర్కులర్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, హెచ్ఆర్ఏ పునరుద్ధరించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జె అయోధ్య రామ్ మాట్లాడుతూ ఉత్పత్తితో ఎటువంటి సంబంధం లేని కార్మికులపై కక్ష సాధింపు చర్యగా జీతాలల్లో కోతలు విధిస్తున్న యాజమాన్య వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. డిసెంబర్ నెలలో ఆరు లక్షల పద్నాలుగు వందల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేశారని కానీ 110 కోట్లు నష్టాలు రావడానికి యాజమాన్య అనాలోచితి నిర్ణయాలే కారణమని ఆయన వివరించారు. డిసెంబర్ నెలలో కార్మికులకు చెల్లించాల్సిన దానిలో 12 కోట్లను జనవరి నెలలో రెండున్నర కోట్లను తగ్గించింది యాజమాన్యం కానీ డాలర్ మారకం లో కంపెనీకి 50 కోట్ల అదనపు భారం పడిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉత్పత్తికి కార్మికుల జీతాలకు ఎటువంటి సంబంధం లేదని చెప్పిన లేబర్ కమిషనర్ ఆదేశాలను ఈ నెలలో చెల్లించే జీతాలలో అమలు చేయాలని లేని పక్షంలో తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వ యాజమాన్యాలు పూర్తి బాధిత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు యు రామస్వామి మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం కావాలనే కార్మికులను ఇబ్బంది పెట్టడం కోసం ఆర్థికంగానూ, మానసికంగానూ వేధించే కార్యక్రమాలను చేపట్టడం దుర్మార్గమని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులకు హక్కుగా ఉన్న హెచ్ఆర్ఏ నిలుపుదల చేయడంతో పాటు ఉక్కు నగరంలో నివసిస్తున్న వారికి కరెంటు చార్జీలు పెంచడం వంటి చర్యలను హక్కులపై యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. కనుక ఈ సమస్యలను పరిష్కరించకుంటే కార్మికులను పెద్ద ఎత్తున చైతన్యపరిచి పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, మరిడయ్య, బి మహేష్, శ్రీనివాసరెడ్డి, రాజు, ఎ శ్రీనివాస్, చంద్రశేఖర్, సూర్యనారాయణ, అప్పలరాజు, డి దుర్గాప్రసాద్ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి



**విజయనగరం, పతాకం న్యూస్:** వాహనాలను నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎస్పీ ఏఆర్ దామెదర్ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విజయనగరంలోని ఆర్టీసీ జోనల్ వర్క్‌షాప్‌లో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్పీ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. ఇందులో డ్రైవర్ల పాత్రక్రియశీలకమన్నారు. వాహనాలు నడిపే సమయంలో అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రమాదాలు తప్పవన్నారు. పాదచారులను, ఇతర వాహనాల డ్రైవర్లను, వారి కుటుంబ సభ్యులను ఆర్టీసీలో ప్రయాణించే వారిని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ప్రమాదాల్లో ఎవరైనా ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయనే విషయాన్ని గుర్తించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాంలో రవాణాశాఖ ఉప కమిషనర్ మణికుమార్, డీఎస్పీ గోవిందరావు, ఆర్టీసీ డీపీటీవో వరలక్ష్మి, సీఐలు లీలారావు, సూరినాయుడు, ఆర్‌వీఆర్కే చౌదరి, ఆర్టీసీ డ్రైవర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయ వ్యవస్థ మరింత మెరుగుపడాలి



**కురుపాం, పతాకం న్యూస్:** సచివాలయ వ్యవస్థ మరింత మెరుగుపడాలని, సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. సాయంత్రం కురుపాం సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. కొందరు సిబ్బంది ఆన్‌లైన్‌లో హాజరు వేయకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సచివాల సిబ్బంది ఆన్‌లైన్ హాజరు వేయాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు సేవలు అందించడంలో అలసత్వం వహిస్తే సహించబోమని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులు ఇకపై నిరంతం సచివాలయాలను సందర్శిస్తారని, అటెండెన్స్ , ఆన్‌లైన్ లాగిన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని తెలిపారు. మనమిత్రపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని, ఆ సేవలు మరింత విస్తృతం చేయాలని ఆదేశించారు. ప్రజలు నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేదిలేదన్నారు.

# సివిల్ పెన్షనర్ల సమస్యలపై పోరాటం




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** సివిల్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు పోరాటానికి సిద్ధం కావాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ పిలుపునిచ్చారు. పెన్షనర్లపై చిన్నచూపు చూస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తూ కార్పొరేట్ సంస్థలను పెంచి పోషించడమే లక్ష్యంగా పనిచేస్తోందని దుయ్యబట్టారు. పౌర గ్రంథాలయంలో ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ కేంద్ర వేతనం సంఘం సమస్యలు, పెన్షన్ వేలిడేషన్ చట్టానికి వ్యతిరేకంగా ప్రాంతీయ సదస్సులో మాట్లాడుతూ ప్రస్తుత పెన్షనర్లతోసహా కేంద్ర పెన్షనర్లందరికీ 8వ పేకమిషన్ అమలు చేస్తామని ఇచ్చిన హామీని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చేర్చలేదన్నారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు తగిన వనరులు అందుబాటులో ఉన్నాయా? లేవా?, సభ్యుల నుంచి వాటాలేని పెన్షన్ పథకం, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులపై సిఫార్సుల ప్రభావం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకోమని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో ఉందన్నారు. ఫైనాన్స్ బిల్లు లోకసభలో ప్రవేశపెట్టి అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో లేకపోవడం దురదృష్టకరమన్నారు. పెన్షనర్లకు వేతనాలు ఇవ్వాలని 1982లో సుప్రీంకోర్టు తీర్పు అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం చట్టాలను మార్చి పెన్షనర్లను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. 18 నెలల డిఏ బకాయిలను చెల్లించడం లేదన్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** ప్రభుత్వం భూములను ఆక్రమిస్తే చర్యలు త ప్పవని పలాస ఆర్డీవో జి.వెంకటేష్ అన్నారు. బెండికొండ, నారాయణ పురం, తోటపల్లి కొండలను కొంత మంది ఆక్రమించుకున్నట్టు వచ్చిన సమాచారం మేరకు తహసీల్దార్ డి.సీతారామయ్యతో ఆయా ప్రాంతాలను పరిశీలించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు. నారాయణపురం కొండ వద్ద కొంతమంది ప్రభుత్వ భూమిని చదునుచేసి ఆ క్రమించినట్టు గుర్తించారు. చట్టాన్ని అతిక్రమిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మండలంలో ఇతర కొండలను కూడా పరిశీలించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. డీటీ టి.శ్రావణ్‌కుమార్, ఆర్ఐ మనోహర్ ఉన్నారు.

## పెండింగ్ బిల్లులు అందేలా చూస్తా



**గజపతినగరం, పతాకం న్యూస్:** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులకు పెండింగ్ బిల్లుల ఆమోదానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ పలు గ్రామాలకు చెందినవారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు వినతులు అందజేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈసందర్భంగా గజపతినగరం, దత్తిరా జేరు, బొండపల్లి, గంట్యాడ, జామి మండలాలకు చెంది న ప్రజలు తమ సమస్యలను వినతుల రూపంలో అంద జేశారు. గతంలో నియోజకవర్గం పరిధిలో రూ.120 కోట్లతో సీసీ రోడ్లు, గోశాలలు, నీటి తొట్టెలు, అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపట్టిన పనులకు బిల్లులు పూర్తి స్థాయిలో రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవు తున్నామని వాపోయారు. అలాగే వైసీపీ హయాంలో అర్హులైన వారికి పింఛన్లు తొలగించారని, వాటిని పునరు ద్ధరించాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య తలె త్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన పనులకు సంబంధిం చి పెండింగ్ బిల్లులు వారం రోజుల్లో వచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రూ.20లక్షల 900ల సీఎం రిలీఫ్ ఫండ్‌ను 14 మంది బాధితులకు చెక్కుల రూపంలో అందజేశారు. ఈ కార్య క్రమంలో ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, పీఏసీ ఎస్ చైర్మన్ లెంక బంగారునాయుడు, గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, గంట్యాడ, జామి మండలాల టీడీపీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, చప్పా చంద్రశేఖర్, రాపాక అచ్చుంనాయుడు, కొండపల్లి భాస్కరనాయుడు, అప్పలస్వామి పాల్గొన్నారు.

## వడ్డాదిలో కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు



**బుచ్చయ్యపేట, పతాకం న్యూస్:** వడ్డాది స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో కుష్టు వ్యాధి నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.ఎస్. లవ రాజు, వైద్యులు డాక్టర్ రమ్య దుర్గ, డాక్టర్ మాధవి లత ముఖ్య అతిథులుగా హాజంయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో లోవరాజు మాట్లాడుతూ కుష్టు వ్యాధి పట్ల సమాజంలో ఉన్న అపోహలను తొలగించాలని పేర్కొన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చని ఆయన తెలిపారు. డాక్టర్ రమ్య దుర్గ, డాక్టర్ మాధవి లత మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో మల్టీ డ్రగ్ థెరపీ మందులను ఉచితంగా అందజేస్తుందని వారు వివరించారు. కుష్టు వ్యాధిగ్రస్తులను వివక్షకు గురిచేయకుండా, వారిని ప్రేమతో ఆదరించాలన్నారు.

## పలాస కిడ్నీ ఆసుపత్రిలో ఎన్టీఆర్ వైద్యసేవ



**పలాస, పతాకం న్యూస్:** 'పలాసలోని కిడ్నీ పరిశోధన కేంద్రం- 200 పడకల ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలకు చర్యలు చేపట్టాం. ఎన్టీఆర్ వైద్యసేవ కింద ఉచితంగా అన్నీ వ్యాధులకు పరీక్షలు, ఆపరేషన్లు ఇక్కడే నిర్వహిస్తార'ని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. స్థానిక కిడ్నీ ఆసుపత్రిలో కలెక్టర్ స్వప్నిల్‌దినకర్ పుండ్కర్.. ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. రోగులకు అందిస్తున్న సేవలు, గ్రామాల్లో వ్యాధులపై జరుగుతున్న పరిశోధనల విషయమై అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోగికి ఇక్కడ సక్రమంగా డయాలసిస్ అందించాలని స్పష్టం చేశారు. అనంతరం విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ.. 'కిడ్నీ అస్పత్రికి ఎన్టీఆర్ వైద్యసేవ మంజూరైంది. దీనిని వినియోగించుకోవాలి. ఎన్టీఆర్ వైద్యసేవకు వచ్చే నిధులతో అస్పత్రిని కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేయవచ్చు. అస్పత్రిలో అటెండర్ నుంచి ల్యాబ్ టెక్నీషియన్ వరకు ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తాం. ఈ ప్రాంతంలో ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవాలి. కొత్తగా వైద్యాధికారుల పోస్టులు భర్తీ విషయంపై ఎంఐడీఎస్‌తో మాట్లాడతాం. ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం. సీసీ కెమెరాలు, వివిధ పరికరాలు సమకూరుస్తాం. ఈ ప్రాంతంలో చెరువులు, కొండలు ఆక్రమణపై చర్యలకు ఆదేశాలు జారీచేశాం. వివిధ అభివృద్ధి పథకాలకు అవసరమైన భూమిని సేకరిస్తామ'ని తెలిపారు. పలాస-కాశీబుగ్గలో తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు

## చోరి కేసులో నిందితుడు అరెస్టు.. బంగారం, నగదు స్వాధీనం




**కడప, పతాకం న్యూస్:** వేంపల్లె పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలు చేస్తున్న నిందితున్ని చోరి కేసులో అరెస్టు చేసిన అతని వద్ద నుండి 17.4 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ నరసింహులు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ లో సిఐ నర్సింహులు విలేకరులతో మాట్లాడుతూ వేంపల్లెలోని రాజారెడ్డి నగర్ కు చెందిన చిక్కే శ్రీహరి అనే వ్యక్తి డ్రైవర్ పని చేస్తూ ఇంటికి తాళాలు వేసి ఉన్న ఇంట్లో దొంగతనాలు కూడ చేయడం జరిగేదని చెప్పారు. ఇటీవల కాలంలో వేంపల్లె మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామంలోని మల్లికార్జున ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గమనించి ఇంటి తాళం పగుల కొట్టి ఇంటిలోకి ప్రవేశించి బిరువాలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగలించడం జరిగిందని చెప్పారు. చోరి చేసిన నిందితుడిని పట్టుకొనేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ పర్యవేక్షణలో తనతో పాటు ఎస్ఐ రంగారావు, తిరుపాల్ నాయక్ లు వచ్చిన సమాచారం మేరకు శనివారం వేంపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ లో చిక్కే శ్రీహరిని అరెస్టు చేసినట్లు చెప్పారు. అలాగే నిందితున్ని వద్ద ఉన్న రూ 90 వేలు విలువ చేసే 17.4 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. చోరి కేసులో అరెస్టు చేసిన నిందితున్ని పులివెందుల కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు పంపినట్లు చెప్పారు. చిక్కే శ్రీహరి గతంలో కూడ వేముల పోలీసు స్టేషన్ పరిధిలోని చాగలేరు ఘటన కేసులో కూడ ముద్దాయి గా ఉన్నట్లు సిఐ నర్సింహులు తెలిపారు.

## గంజాయి కేసులో ముగ్గురికి జైలు

**పాచిపెంట, పతాకం న్యూస్:** గంజాయి కేసులో వేర్వేరు ప్రాంతా లకు చెందిన ముగ్గురికి ఐదేళ్లు కఠిన కారాగార శిక్ష, రూ.50వేలు చొప్పున జరి మానా విధిస్తూ శు క్రవారం విజయనగరం ఫస్ట్ అడిషినల్ జిల్లా సెసన్స్, ఎన్ డీపీఎస్ ప్రత్యేక న్యాయాధికారి ఎం.మీనాదేవి తీర్పును వెలువరించారని ఎస్ఐ లాలం అర్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. తమిళనాడుకు చెందిన దిండిగుల్ జిల్లా కలియమ్మన్కోవిల్ గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్, అదే గ్రామానికి చెందిన శక్తి మురగన్, నెల్లూరు జిల్లా పెద్దరాములుపాలెం గ్రామానికి చెందిన ఎల్లంగారి సురేష్‌కు కఠిన కారాగార శిక్ష, జరిమానా వేశారన్నారు. జరిమానా చెల్లించకుంటే మూడు నెలలు సాధారణ జైలు శిక్ష న్యాయాధికారి విధించార న్నారు. 2024 ఆగస్టు 23న పాచిపెంట మండలం ఘాట్‌రోడ్డులో రొడ్డవలస జంక్షన్ వద్ద ఈ ముగ్గురు గంజాయితో పట్టుబడ్డారన్నారు.

## ఫీజుల బకాయిలు చెల్లించాలి



**అమరావతి, పతాకం న్యూస్:** విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ రూ.7 వేల కోట్లను వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఫీజు బకాయిలు ఇవ్వకుంటే చదువులెలా సక్రమంగా సాగుతాయని ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పి రామ్మోహన్, కె ప్రసన్నకుమార్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు కావొస్తున్నా విద్యార్థుల సమస్యలు మాత్రం పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. యువగళం మూడేళ్లు పూర్తిచేసుకున్న విజయోత్సవాలు జరుపుతున్న టిడిపి నేతలు పాదయాత్రలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు మరిచారని విమర్శించారు. నాయకులు విజయోత్సవాలు చేసుకుంటుంటే ఫీజుల విడుదల కాక విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులపై కళాశాలల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయని, దీంతో తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ చెల్లిస్తున్నారని తెలిపారు. ఎస్వి యూనివర్సిటీలో ఒక విద్యార్థి పిజి కోర్సు పూర్తిచేసి మరో కోర్సులో ప్రవేశం పొందేందుకు టిసిలు అడిగితే ఫీజు చెల్లిస్తేనే ఇస్తామని ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న యూనివర్సిటీ సైతం వేధించిందని తెలిపారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఫీజులు కడితేనే భోజనం పెడతామని చెప్పడంతో విద్యార్థులు అర్ధాకలితో ఉంటున్నారని వెల్లడించారు. గత ప్రభుత్వం మూడు క్వార్టర్స్ విడుదల చేయకుండా విద్యార్థులను మోసం చేసిందని వాపోయిన కూటమి నేతలు అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఫీజులు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. నేటికీ 9 క్వార్టర్స్ ఫీజు బకాయిలు, మూడేళ్ల వసతి దీవెన నిధులు విడుదల చేయాల్సి ఉందని వివరించారు. మూడు నెలల్లో ఫీజులు విడుదల చేస్తామని విద్యార్థి సంఘాలతో మూడు నెలల క్రితం నిర్వహించిన సమావేశంలో మంత్రి లోకేష్ హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంలోపు విడుదల చేయాలని, లేదంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఫీజులను ప్రతియేటా విడుదల చేసేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

## నాగావళి నదీతీరం అభివృద్ధికి చర్యలు




**అరసవల్లి, పతాకం న్యూస్:** కలెక్టరేట్ నుంచి పీజీపేట వరకు రోడ్డు వెడల్పు చేస్తున్నామని, నాగావళి నదీ తీరం అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళంలోని 31వ డివిజన్ పరిధిలోగల కార్గిల్ విక్టరీ పార్కును నగరపాలకసంస్థ కమిషనర్, సుడా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్కులో రీడింగ్ రూమ్, మినీ ఓపెన్ థియేటర్, బాక్స్ క్రికెట్, షటిల్ కోర్టు, కార్గిల్‌వీరుల విజయపతాకం, వ్యాయామ ఉపకర ణాలు ఏర్పాటుచేస్తున్నామని, మరో మూడునెలల్లో పార్కును అందుబాటులోకి తీసుకురానున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు విభూది సూరిబాబు, మునిసిపల్ అధికారి సుగుణాకరరావు పాల్గొన్నారు. తిరుమల ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి ప్రాత్రధారులను వదిలే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు వైసీపీ నాయకులు ప్రయత్నించారని ఆరోపించారు. సిట్ నివేదికలో వాస్తవాలు వెల్లడికావడంతో వైసీపీ నాయకుల గుండెల్లో గుబులు మొదలైందన్నారు. హిందూధర్మాన్ని నాశనం చేసేందుకు ఆలయాలపై దాడులు, విధ్వంసానికి పాల్పడ్డారన్నారు. కూటమిప్రభుత్వం అధికారంలోకివచ్చాక ఆలయాల కమిటీల్లో అన్ని కులాల వారికి సమాన ప్రాతినిథ్యం కల్పించామన్నారు. రథసప్తమి వేడుకలసందర్భంగా కొంతమంది భక్తులు ఇబ్బందిపడిన మాట వాస్తవమేనని, అంచనాలకు మించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఇబ్బందిపడిన వారికి క్షమాపణలు చెబుతున్నామని చెప్పారు. వచ్చే ఏడాది రథసప్తమికి ఇప్పట్నుంచే రోడ్లు వెడల్పు చేయడంతోపాటు ఆలయ పరిసరాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అనంతరం మహా పాపం నిజం పేరుతో కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మొదలవలస.రమేష్, నగర టీడీపీ అధ్యక్షుడు పాండ్రంకి శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు పీఎంజే బాబు, ప్రధాన విజయరాం పాల్గొన్నారు.

## డోలీ రహిత గ్రామాలే లక్ష్యం



**సీతంపేట, పతాకం న్యూస్:** సీతంపేట ఐటీడీఏ పరిధిలోని అన్ని గిరిజన ప్రాంతాలను డోలిరహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో పవార్‌స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. ఎగువ, దిగువ ద్వారబంధం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రూ.40లక్షలతో మంజూరైన రహదారి నిర్మాణాలను త్వరలోనే ప్రారంభిస్తామని పీవో తెలిపారు. గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధా న్యం ఇస్తున్నామని, తాగునీరు, పారిశుధ్య సమస్యలు లేకుండా చూస్తామని చెప్పారు. సకాలంలో వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిశిఖర గ్రామాలకు అంబులెన్స్ వెళ్లేలా రహదారులు నిర్మిస్తామని తెలిపారు. ఆయన వెంట గిరిజనసంక్షేమ ఇంజనీరింగ్ ఈఈ రమాదేవి, తహసీల్దార్ శ్రీకన్య, డీఈఈ నాగభూషణం, డీఎస్పీ రాంబాబు తదితరులు ఉన్నారు.

# జాతీయ రహదారులపై బిక్కుబిక్కుమంటూ ప్రయాణం



**విజయవాడ, పతాకం న్యూస్:** పేరుకు మాత్రమే జాతీయ రహదారులైనా తీరులో సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. ప్రధాన కూడళ్లు, చిన్న చిన్న గ్రామాల్లో సైతం చిమ్మచీకట్లో ప్రయాణించాల్సిన దైన్యం కళ్లకు కడుతోంది. డివైడర్లు, సిగ్నల్స్, ప్రమాద సూచికలు లేక తరచూ అనేక మంది ప్రయాణికులు ప్రాణాలొదులుతున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఇంతలా రోడ్లు రక్తసిక్తమవుతున్నా అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో గొల్లపూడి, తుమ్మలపాలెం, గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినా అవి కొన్నేళ్లుగా వెలగడం లేదు. జూపూడి, కేతనకొండ, దొనకొండ, మూలపాడు, పరిటాల ప్రాంతాలకు విద్యుత్తు సౌకర్యం లేదు. పరిటాల మొదలుకొని కంచికచర్ల వరకు ఉన్న బైపాస్‌లో 70 శాతం దీపాలు దాదాపు సంవత్సరం నుంచి వెలగడం లేదు. ఆ పరిధిలో ఉన్న సర్వీస్ రోడ్లపై అంధకారంలో వెళ్లాల్సిందే. అంబారుపేట, నందిగామ, అనాసాగరం, ఐతవరం, తోటచర్ల, గౌరవరం, చిల్లకల్లు వరకు సగంచోట్ల విద్యుత్? దీపాలు వెలగని దుస్థితి ఉంది.

ఇబ్రహీంపట్నం-ఛత్తీస్‌గఢ్ జాతీయ రహదారిలో ఇబ్రహీంపట్నం నుంచి కొండపల్లి, జి.కొండూరు, కట్టుబడిపాలెం పరిధిలో కొండపల్లిలో అక్కడడక్కడా మాత్రమే విద్యుత్? దీపాలు వెలుగుతున్నాయి. మిగిలిన చోట్ల మాత్రం ప్రయాణికులకు అవస్థలే.

విజయవాడ నుంచి మచిలీపట్నం వెళ్లే రహదారిలో బెంజిసర్కిల్ నుంచి గంగూరు వరకు విద్యుత్తు సౌకర్యం ఉంది. అక్కడ నుంచి దాదాపు ఎక్కడా కూడా విద్యుత్తు కాంతులు లేవు. కత్తిపూడి - ఒంగోలు రహదారిపై కృత్తివెన్ను మండల పరిధిలో గరిశపూడి, లక్ష్మీపురం, రంగాసెంటర్, సీతనపల్లి, కృత్తివెన్ను ప్రధాన కూడలి అత్యంత ప్రమాదకర ప్రాంతాలైనా కూడా ఇక్కడ విద్యుత్తు సౌకర్యం లేదు.

గొల్లపూడిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. కత్తిపూడి - ఒంగోలు రహదారిపై తొమ్మిది బ్లాక్ స్పాట్లను గుర్తించినా ఎక్కడా ప్రమాద సూచికలు మాత్రం కనిపించవు. గ్రామాల్లో నుంచి జాతీయ రహదారి ఎక్కే రోడ్ల చివర వేగ నియంత్రికలు కూడా ఈ ప్రాంతాల్లో అరకొరగానే ఏర్పాటు చేశారు. దీంతో గ్రామాల నుంచి హైవే ఎక్కేవారు వేగంగా రావడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.

గత సంవత్సర కాలంలో జాతీయ రహదారుల్లో సుమారు 668 ప్రమాదాలు జరిగితే 237 మంది వరకు చనిపోయారు. 610 మంది గాయాలపాలయ్యారు. ఇందులో 30 నుంచి 40 శాతం వరకు రాత్రుళ్లు, మౌలిక సదుపాయాల లేమితోనే ప్రమాదాలు జరిగాయి.

హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిలో(ఎన్‌హెచ్-65) గొల్లపూడి మార్కెట్ యార్డ్ సమీపంలో ఓ మహిళ ద్విచక్రవాహనంపై రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన వ్యాన్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. వేగంగా వస్తున్న వ్యాన్ డ్రైవర్‌కు, విద్యుత్తు దీపాలు లేక దగ్గరకు వచ్చే వరకు ఆ మహిళ కనిపించకపోవడంతోనే ప్రమాదం జరిగింది.

ఇబ్రహీంపట్నం కేరళ హోటల్ కూడలి వద్ద యాచకులు రాత్రి సమయాల్లో రహదారి దాటుతూ ఉంటారు. ఆ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు లేకపోవడంతో దగ్గరకు వచ్చే వరకు కూడా రోడ్డు దాటుతున్న వారు కనిపించక ఈ కూడలిలోనే గత రెండు సంవత్సరాలలో 8 మంది చనిపోయారు. గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, కేతనకొండ, నల్లకుంట కూడళ్లలో ఇదే తరహా ప్రమాదాల్లో రెండేళ్లలో దాదాపు 11 మంది మృతి చెందారు. కత్తిపూడి-ఒంగోలు రహదారిపై కృత్తివెన్ను మండల పరిధిలోనే సంవత్సరంలో 11 మంది మృతి చెందారు.

# ఏలూరు - ఖమ్మం జిల్లాల సరిహద్దుల్లో బొగ్గు నిక్షేపాలు



**నూజివీడు, పతాకం న్యూస్:** చింతలపూడి నియోజకవర్గంతోపాటు నూజి వీడు నియోజకవర్గంలోని చాట్రాయి, ముసునూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో సర్వే ఆఫ్ ఇండి యా, లక్నోకి చెందిన బీర్బల్ సుహాని అనే సంస్థ 2013లో ఖమ్మం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలో బొగ్గు నిక్షేపాల కోసం సర్వే చేశారు. 1964 నుంచి 2004 వరకు, 2006 నుంచి 2016 వరకు కేంద్ర ప్రభుత్వం నాలుగుసార్లు సర్వే నిర్వహించింది. సర్వే సంస్థలన్నీ అయా ప్రాంతాల్లో గ్రేడ్ వన్ బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని నిర్ధారించడమే గాక ఏలూరు-ఖమ్మం జిల్లాల సరిహద్దుల్లో 2,500 చదరపు కిలోమీటర్లు పరిధిలో అపారమైన నల్లబంగారం ఉందని కేంద్రానికి నివేదికలు ఇచ్చాయి. చింతలపూడి మండలం రేచర్ల బ్లాక్‌లో రేచర్ల కేంద్రంగా 22.24 చదరపు కిలోమీటర్లు పరిధిలో లింగపాలెం, రాఘవాపురం, టి.నరసాపురం, ఎర్ర గుంటపల్లి, చాట్రాయి మండలం సోమవారం, ముసునూరు మండలం సూరేపల్లి, బాసవరప్పాడు, వలసపల్లి, చెక్కపల్లి గ్రామాల పరిధిలో నాణ్యమైన జి--13 గ్రేడ్ బొగ్గు నిల్వలు ఉన్నట్టు గుర్తించి కేంద్రా నికి తెలిపారు. రేచర్ల బ్లాక్‌లో బొగ్గు వెలికితీతకు రిలయన్స్ సంస్థతో పాటు యాక్సెస్ ఎనర్జీ వెంచర్స్ అనే సంస్థలు సంయుక్తంగా బిడ్ దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం గతేడాది అక్టోబరులో దేశవ్యాప్తం గా 41 బొగ్గు బ్లాకులలో బొగ్గు వెలికితీతకు బిడ్ ఆహ్వానించింది. ఈ 41 బొగ్గు బ్లాక్‌లలో చింతల పూడి మండలం రేచర్ల బ్లాక్ ఉంది. అయితే అనివార్య కారణాల వల్ల వేలం వాయిదా పడింది. ఇప్పుడు రేచర్ల బ్లాక్‌తో సహా 13 బొగ్గు బ్లాక్‌లకు టెండర్లు వేయడానికి రంగం సిద్ధమైంది. రేచర్ల బొగ్గు బ్లాక్‌లో దొరికే బొగ్గు ద్వారా 60 ఏళ్ల పాటు నిరంతరం ఎనిమిదివేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చని అంచనా.

చింతలపూడి, నూజివీడు నియోజకవర్గాల్లో బొగ్గు నిక్షేపాలు ఏఏ గ్రామాల్లో ఉన్నాయి, ఏ గ్రామాలు ఖాళీ చేయాల్సి వస్తుందనే విషయంపై ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వలేదు. కనీసం గ్రామ సభలు జరిపి రైతుల మనోభావాలను తెలుసుకోలేదు. రైతులకు భూములు కోల్పోతే నష్టపరిహారం ఏమిస్తారనేది తేల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద కంపెనీలకు కొమ్ము కాయకుండా రైతుల పక్షాన నిలబడాలని ఈ నియోజకవర్గాల రైతాంగం కోరుతోంది. చింతలపూడి, నూజివీడు నియోజకవర్గాల్లో చింతలపూడి ఎత్తిపోతల పథకానికి భూములు తీసుకున్నప్పుడు మార్కెట్ రేటు రూ.30 లక్షలు ఉంటే కేవలం రూ.12 లక్షలే పరిహారం చెల్లించారు. గ్రీన్‌బెల్ట్‌కి రూ.40 లక్షల మార్కెట్ రేటు ఉంటే రూ.18 లక్షలు చెల్లించింది ప్రభుత్వం. ఇప్పుడు రైల్వే లైను, బొగ్గు గనులు అంటున్నారు. మమ్మల్ని సంప్రదించకుండానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించడం విచారకరమని ఈ రెండు నియోజక వర్గాలల్లోని రైతాంగం వాపోతోంది. పూర్తి నష్టపరిహారం చెల్లించిన తర్వాతే బొగ్గు తవ్వకాలకు టెండర్లు పిలవాలని రైతులు కోరుతున్నారు. రైతులను, ప్రజలను చిన్న చూపు చూస్తూ బడా కంపెనీలకు కొమ్ము కాస్తూ ప్రభుత్వాలు ఏకపక్షంగా వ్యవహరిస్తూ టెండర్లు వరకు వెళ్లడం ఎంతవరకు సబబు అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

## రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయాలి




**రాజాం, పతాకం న్యూస్:** జిల్లాలో రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయాలని కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాజాంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో చీపురుపల్లి డివిజన్ రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రీసర్వేలో దొర్లిన తప్పులన్నింటినీ సరిచేసి, భూ వివాదాలు లేని జిల్లాగా తీర్చిదిద్దడమే యంత్రాంగం ప్రధాన లక్ష్యం కావాలని అన్నారు. 'రికార్డుల సవరణ ప్రక్రియను ఒక ఉద్యమంలా చేపట్టాలి. గతంలో జరిగిన రీ సర్వే లోపాలతో రైతులు పడుతున్న ఇబ్బందులను గమనించాలి. ఈసారి అత్యంత పారదర్శకంగా రికార్డుల ప్రక్షాళన జరగాలి. క్షేత్రస్థాయిలో వీఆర్వోలు, సర్వేయర్లు సంయుక్తంగా ప్రతి భూమినీ పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి ఈకేవైసీ పూర్తి చేయాలి. వివరాలన్నీ నూటికి నూరు శాతం ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించుకున్నాకే పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రింటింగ్‌కు పంపాలి. ఎన్నికలకు ముందు జిల్లా వ్యాప్తంగా 499 గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యాయి. 423 గ్రామాల్లో సుమారు 2.03 లక్షలు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉండగా, వాటిలో 50 శాతానికి పైగానే తప్పులు దొర్లాయి. తరువాత జరిగిన రీ సర్వేలో కూడా తప్పులు చోటుచేసుకోవడం శోచనీయం. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 3,896 పాస్ పుస్తకాలను తక్షణమే సరిదిద్ది ఫిబ్రవరి 10వ తేదీ లోగా రైతులకు అందజేయాలి. పలు సమస్యలకు కారణమైన జాయింట్ ఎల్పీఎంలను తొలగించాలి.' అని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.సేథు మాధవన్ మాట్లాడుతూ.. పాత రెవెన్యూ రికార్డుల్లోని తప్పులను సవరించేందుకు ప్రభుత్వం తాజాగా తహసీల్దార్లు, ఆర్డీవోలకు కొన్ని అధికారాలు కల్పించిందన్నారు.

# ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్నారా..?

పంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న నివేదికల ప్రకారం రోజురోజుకూ కాలేయ సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. నాన్ ఆల్కాహాలిక్ ఫ్యాటీ లివర్, ఆల్కహాల్ సంబంధిత కాలేయ సమస్యలే దీనికి ప్రధాన కారణం. కొన్నిసార్లు ఈ కాలేయ సమస్యలు మరణానికి కూడా దారి తీస్తాయి. కనుక ముందుగానే జాగ్రత్త తీసుకోవడం చాలా అవసరం. సరైన ఆహారాన్ని తీసుకుంటూ, చక్కటి జీవనశైలిని అవలంబించడం ద్వారా ఫ్యాటీ లివర్ సమస్యను నివారించవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు ఏయే ఆహారాలను తీసుకోవడం తగ్గించాలి లేదా పూర్తిగా నివారించాలి.. దీని గురించి వైద్యులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారు అలాగే ఈ సమస్య భవిష్యత్తులో రాకూడదు అనుకునే వారు చక్కెర ఉండే ఆహారాలు, శీతల పానీయాలు, వెన్న, నెయ్యి, కొబ్బరి నూనె, పామాయిల్ ఉత్పత్తులు, జంక్ ఫుడ్ వంటి ఆహారాలను దూరంగా ఉంచాలి. మద్యం సేవించడం పూర్తిగా మానేయాలి. ఇలా చేయడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్య చాలా వరకు తగ్గుతుంది. వీటికి బదులుగా బ్లాక్ టీని తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా మన కాలేయంలో 5 శాతం మాత్రమే కొవ్వు ఉండాలి. దీని కంటే ఎక్కువ కొవ్వు ఉండడం వల్ల ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఈ సమస్య కారణంగా కాలేయం ఉండాల్సిన దాని కంటే పెద్దగా ఉంటుంది. సాధారణ అల్ట్రాసౌండ్ ద్వారా ఫ్యాటీలివర్ సమస్యను గుర్తించవచ్చని వైద్యులు చెబుతున్నారు. కాలేయంలో కొవ్వు పేరుకుపోయినప్పుడు హెపాటిక్ స్టీటోసిస్ అని కూడా పిలువబడే ఫ్యాటీలివర్ సమస్య తలెత్తుతుంది. ఈ స్థితిలో కాలేయ కణాల్లో కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది. అదనంగా ఉండే ఈ కొవ్వు కాలేయ కణాల విధులకు ఆటంకం



కలిగిస్తుంది. ఈ సమస్య ఎక్కువగా మద్యం సేవించడం వల్ల వస్తుంది. అలాగే ఊబకాయం, మధుమేహం కారణంగా జీవక్రియలు సరిగ్గా పనిచేయవు. దీని వల్ల కూడా ఫ్యాటీలివర్ సమస్య వస్తుంది. ఈ ససమస్య ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని ప్రభావితం చేస్తుంది. ఇటీవల కాలంలో నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్ గా ఉన్న సమస్య పేరును మెటబాలిక్ డిస్‌ఫంక్షన్ అసోసియేటెడ్ స్టీటోసిస్ లివర్ డిసీజ్ గా మార్చారు. అదే విధంగా చాలా మంది తమకు ఫ్యాటీలివర్ సమస్య ఉన్నదని కూడా గుర్తించలేరు. ఈ సమస్య ఎటువంటి లక్షణాలను చూపించదు. భోజనం చేసిన తరువాత కాలేయం ఉన్న చోట కొద్దిగా అసౌకర్యం వంటి భావన కలుగుతుంది. అలాగే ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం వల్ల కాలేయ ఆరోగ్యం మరింతగా దెబ్బతినే చికిత్స కూడా కష్టతరంగా మారుతుంది. కనుక ఫ్యాటీలివర్ సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవడమే మంచిదని వైద్యులు చెబుతున్నారు. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేయడం, మద్యపానానికి దూరంగా ఉండడం వల్ల ఫ్యాటీలివర్ సమస్య తగ్గడంతో పాటు రాకుండా కూడా ఉంటుందని వైద్యులు సలహా ఇస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారిని వేధిస్తున్న అనారోగ్య సమస్య ఫ్యాటీ లివర్. ఒక్కప్పుడు మద్యం ఎక్కువగా తీసుకునే వారిలో మాత్రమే ఈ సమస్య ఉండేది. కానీ ఇప్పుడు మద్యం తాగని వారిలో కూడా మనం ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. మారుతున్న జీవన శైలి.. ఆహారపు అలవాట్లు ఈ సమస్యకు కారణంగా మారుతున్నాయి. ఇది శరీర ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో పాటు కాలేయ ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తుంది. ఫ్యాటీ లివర్ సమస్యను నియంత్రించడంతో పాటు దీని లక్షణాలను ముందుగా గుర్తించడం కూడా చాలా అవసరం. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారిలో లక్షణాలు ప్రారంభ దశలో కీలకం. ఈ సమస్యతో బాధపడే వారు ఊహించని విధంగా బరువు పెరుగుతారు. పొట్ట చుట్టూ అధికంగా కొవ్వు పేరుకుపోవడం అంతర్లీనంగా ఉన్న కాలేయ సమస్యలను కూడా సూచిస్తుంది. రక్తంలో పెరిగిన చక్కెరలు ఫ్యాటీ లివర్ సమస్యను కూడా సూచిస్తాయి. ఫ్యాటీ లివర్ జీవక్రియలను దెబ్బతీయడంతో పాటు కాలేయ పనితీరు మందగించేలా చేస్తుంది. దీంతో ఇన్సులిన్ నిరోధకత పెరిగి రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీంతో, రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగితే కాలేయ పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవడం అవసరం. ఎప్పుడూ నీరసంగా ఉండడం.. అలసట కూడా ఫ్యాటీ లివర్ కి ఒక సంకేతమే. ఫ్యాటీ లివర్ కారణంగా కాలేయ పనితీరు తగ్గుతుంది. దీంతో ఎప్పుడు అలసటగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడే వారిలో చర్మం, కళ్లు పసుపు రంగులోకి మారిపోతాయి.

# ఈ ఫేస్‌ప్యాక్‌తో క్షణాల్లోనే ముఖం మెరుస్తుంది..

మొటిమలు, మచ్చలు లేని ముఖాన్ని చాలా మంది కోరుకుంటారు. దీని కోసం రాత్రిపూట పడుకునే ముందే కొన్ని పనులు చేయాలి. దీని వల్ల మంచి రిజల్ట్ ఉంటాయి. అందులో ముఖ్యంగా మేకప్ క్లీన్ చేసి ముఖాన్ని వాష్ చేసుకోవడం వల్ల స్కిన్ రిఫ్రెష్‌గా ఫీల్ అవుతుంది. ఆ తర్వాత్ ఎక్స్‌ఫోలియేట్ చేసి ఓ మాస్క్ కూడా వేయాలి. ఆ మాస్క్ ఏంటి? ఎలా తయారు చేయాలి? ఏమేం పదార్థాలు కావాలో తెలుసుకోండి.పసుపుని చాలా మంది ఫేస్‌ప్యాక్స్‌లో వాడతారు. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు, కర్క్యుమిన్ చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. దీనిని రాయడం వల్ల చర్మ మంట తగ్గడమే కాకుండా చర్మం యవ్వనంగా మెరుస్తుంది. రోజ్ వాటర్ కూడా మంచి టోనర్. దీనిని వాడడం వల్ల చర్మం మెరుస్తుంది. రోజ్ వాటర్‌లో యాంటీ ఏజింగ్ గుణాలు ఉన్నాయి. దీనిని రాత్రిపూట ముఖానికి రాస్తే చర్మం క్లీన్ అవుతుంది. దీని వల్ల నల్లని వలయాలు దూరమవుతాయి.

అలోవెరా జెల్ స్కిన్‌కి కావాల్సిన హైడ్రేషన్‌ని అందిస్తుంది. దీనిని రాయడం వల్ల పొడి చర్మం తగ్గి మొటిమలు కూడా తగ్గుతాయి. చర్మ సమస్యల్ని దూరం చేస్తుంది. అలోవెరా చర్మ రంగుని మెరుగ్గా చేసి సన్ టాన్, నల్ల మచ్చల్ని దూరం చేస్తుంది.

ముందుగా 2 టేబుల్ స్పూన్ల అలోవెరా జెల్‌ని ఓ కప్పులోకి తీసుకుని అందులోనే పావు టీ స్పూన్ పసుపు, అరకప్పు రోజ్ వాటర్ వేసి బాగా కలపండి. దీనిని గాలి చొరబడని కంటెయినర్‌లో పెట్టి ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి. దీనిని రోజు రాత్రి పడుకునే ముందు రాస్తే చర్మంపై ఉన్న మచ్చలు, ముడతలు తగ్గి స్కిన్ మెరుస్తుంది

.మీరు కనీసం వారానికి ఒకసారి మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. మీరు మచ్చలేని, మెరిసే చర్మం కావాలనుకుంటున్నారా..? అయితే, మీరు కనీసం వారానికి ఒకసారి మీ చర్మాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. చాలా మంది చర్మ సంరక్షణ కోసం పెద్దగా ఏది పట్టించుకోరు..కానీ, వర్షాకాలంలో చర్మానికి మరింత జాగ్రత్త అవసరం. కాబట్టి మీ చర్మానికి మేలు చేసే సహజమైన వస్తువులను ఉపయోగించడం చాలా ముఖ్యం. ఇంట్లో లభించే పెరుగుతో మీ ముఖ సౌందర్యాన్ని ఎలా పెంచుకోవచ్చో ఇప్పుడు తెలుసుకుందాం..

పెరుగు ఆరోగ్యకరమైన, సమస్య లేని చర్మాన్ని అందించడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. పెరుగులో కాల్షియం, ప్రొటీన్లు ఇంకా అనేక ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. అంతే కాదు, పెరుగులో విటమిన్లు సి, డి, ఎ ఇతర పోషకాలు కూడా ఉన్నాయి. ఇవి మన చర్మానికి చాలా మేలు చేస్తాయి. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ మన చర్మంలో ఉండే డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. ముడతలు రాకుండా చేస్తుంది. లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా మార్చే, మొటిమలను తొలగించే లక్షణాలను కలిగి ఉంటుది. ఇది ముఖంపై మెరుపును తెస్తుంది. పెరుగు, నిమ్మకాయ పేస్ట్‌తో ముఖానికి మసాజ్ చేయటం కూడా మంచిది. అందుకోసం ఒక గిన్నెలో పెరుగు తీసుకుని, అందులో ఒక చిన్న నిమ్మకాయ రసం కలపాలి. దీన్ని ముఖానికి పట్టించి కనీసం 20 నిమిషాల పాటు మసాజ్ చేయాలి. తర్వాత సాధారణ నీటితో ముఖాన్ని కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంలోని ట్యానింగ్ తొలగిపోయి ముఖం మెరిసిపోతుంది.



# సముద్ర తీర ప్రాంతాల్లో జాతర, తీర్థ మహోత్సవాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు



**ఎస్.రాయవరం/ అచ్యుతాపురం/ పరవాడ, పతాకం న్యూస్:** మాఘ పౌర్ణమి సందర్భంగా జిల్లాలోని రేవు పోలవరం, పూడిమడక, ముత్యాలమ్మపాలెం, వాడపాలెం, తదితర సముద్ర తీర ప్రాంతాల్లో జాతర, తీర్థ మహోత్సవాలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం రాత్రి ఆయా ప్రదేశాల్లో జాగారం చేసే భక్తులు, ఆదివారం తెల్లవారుజాము నుంచి సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. అనంతరం సమీపంలో వున్న ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేస్తారు. ఆయా సముద్ర తీర ప్రాంతాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు అనకాపల్లి, నర్సీపట్నం, గాజువాక, తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ముందు జాగ్రత్త చర్యగా సముద్ర తీరంలో గజ ఈతగాళ్లను నియమిస్తున్నారు.

జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం సముద్రతీరానికి మాఘ పౌర్ణమినాడు వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. పుణ్యస్నానం ఆచరించిన తరువాత కొండపై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీమాధవ స్వామి వారిని దర్శించుకుంటుంటారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఈ ఏడాది సుమారు లక్ష మంది భక్తులు వస్తారన్న అంచనాతో ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, మహిళలు దుస్తులు మార్చుకునేందుకు గుడారాలను ఏర్పాటు చేశారు. నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నలుగురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, సుమారు 220 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 30 మంది గజ ఈతగాళ్లను సిద్ధం చేస్తున్నారు. నర్సీపట్నం డిపో అధికారులు 35 ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.

మాఘపౌర్ణమి సందర్భంగా శనివారం సాయంత్రం పూడిమడకలో జరిగే జాతరకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు లక్ష పైచిలుకు భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. భక్తుల వినోదం కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాట చేస్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు సముద్ర స్నానాలు చేసి తీరంలోని లక్ష్మి, వేణుగోపాల స్వామి, సుభద్ర, బలరామ సహిత జగన్నాథస్వామిని దర్శించుకుంటారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగ్గురు సీఐలు, పది మంది ఎస్ఐలు, 150 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. డ్రోన్ కెమెరాలతో పరిస్థితిని పర్యవేక్షిస్తారు. తీరంలో 30 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు.

పరవాడ మండలంలోని ముత్యాలమ్మపాలెంలో శనివారం సాయంత్రం నిర్వహించనున్న మాధవస్వామి తీర్థ మహోత్సవానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యే అవకాశం వుండడంతో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించనున్నారు. రాత్రికి పలు రకాల సాంస్కృతి, జానపద కళారూపాల ప్రదర్శలను ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు రాత్రంతా జాగారం చేసి, ఆదివారం తెల్లవారుజాము నుంచి సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం మాధవస్వామిని దర్శించుకొంటారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి తలొగ్గి కార్మికులను బానిసలుగా మార్చే 'లేబర్ కోడ్స్'ను అమలులోకి తేవడాన్ని నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, రైతులు, సామాన్య ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఉదయం మద్దిలపాలెంలోని ఏచూరి భవన్‌లో సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గాన్ని దోచుకోవడానికేనని మండిపడ్డారు. కేరళ మినహా మిగిలిన రాష్ట్రాల్లో వీటిని అమలు చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఈ కోడ్ల వల్ల కలిగే నష్టాలను ఆయన వివరించారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైసిపి పార్లమెంటులో లేబర్ కోడ్లకు అనుకూలంగా ఓటు వేసి, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో ఉత్సాహం చూపుతున్నాయని విమర్శించారు. ప్రజల సొమ్ముతో లేబర్ కోడ్లపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రావు, జోన్ అధ్యక్షులు డి.అప్పలరాజు, ఉపాధ్యక్షులు వి.నరేంద్ర కుమార్, వి.కృష్ణారావు, కె.కుమారి పాల్గొన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సమ్మెలో ముఠా కార్మికులందరూ పాల్గొంటారని చెబుతూ వర్తక సంఘం అధ్యక్షులు దుర్గా మురళికి సిఐటియు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యాన గురువారం సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జోన్ కార్యదర్శి ఎస్.అప్పలనాయుడు మాట్లాడుతూ, ఈ సమ్మెలో కార్మికులు భాగస్వామ్యమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పంపాన సూర్యనారాయణ, ముఠామేస్త్రి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు సమ్మె జయప్రదం కోసం జివిఎంసి 43వ వార్డు 18వ ప్యాకేజీ మున్సిపల్ కార్మికులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కంచరపాలెం జోన్ సెక్రటరీ ఒ.అప్పారావు మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం కార్మికులకు ఎటువంటి హక్కులు, చట్టాలు లేకుండా చేస్తున్నదన్నారు. ఈ చర్యలను నిరసిస్తూ చేపట్టే సమ్మెలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.కేదారి, ఎ.రమేష్, పావని, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఆస్ట్రేలియా ఓపెన్ 2026..
## మహిళల విజేతగా రిబకినా



ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్తాన్‌కు చెందిన ఎలెనా రిబకినా నిలిచింది. అద్భుతమైన పోరాటంతో ఈ టోర్నీ కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో బెలారస్‌కు చెందిన సబలెంకాపై 6-4, 4-6, 6-4 తేడాతో రిబకినా(జుశ్రీవఖు =ఎఘుఎఐఖు) విజయం సాధించింది. 2023 ఫైనల్‌లోనూ వీరిద్దరే ప్రత్యర్థులు. అయితే అప్పుడు సబలెంకా విజయం సాధించింది. తొలి గేమ్‌లోనే సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసిన రిబకినా.. తొలి సెట్‌ను 6-4తో తన ఖాతాలో వేసుకుంది. అయితే రెండో సెట్‌లో సబలెంకా జోరు చూపుతూ అదే స్కోర్‌తో సెట్‌ను దక్కించుకుని పోరును సమం చేసింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన సబలెంకా.. విజయానికి చేరువైనట్టే కనిపించింది. కానీ అక్కడి నుంచి రిబకినా అసాధారణమైన పట్టుదల కనబరిచింది. వరుసగా రెండు సార్లు సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసి మ్యాచ్ గమనాన్ని పూర్తిగా మార్చేసింది. చివరకు మూడో సెట్‌ను 6-4తో ముగించి ఛాంపియన్‌గా అవతరించింది. అయితే ఇది రిబకినాకు తొలి ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్ కాగా.. కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్ కిరీటం. మరోవైపు సబలెంకాకు వరుసగా రెండోసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో నిరాశే ఎదురైంది.

## ఐదో టీ20లో న్యూజిలాండ్‌పై టీమిండియా విజయం సాధించేనా?
# సంజు శాంసన్‌పైనే అందరి దృష్టి




వరల్డ్ క్రికెట్‌లో టీమ్‌ఇండియా బ్యాటర్లు ఈమధ్య పరుగుల వరద పారిస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ అయినా, అంతర్జాతీయ మ్యాచులు అయినా సెంచరీలతో విరుచుకుపడుతుంటారు. కానీ వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా, టీ20 వరల్డ్ కప్ వేదికపై మాత్రం మనోళ్లు సెంచరీ కొట్టి 16 ఏళ్లు దాటిపోయింది. 2024లో మనం వరల్డ్ కప్ గెలిచినా, ఒక్కరు కూడా వంద మార్కును అందుకోలేకపోయారు. ఇప్పుడు 2026 మెగా టోర్నీకి సమయం దగ్గర పడింది. ఈ తరుణంలో మన యంగ్ బ్యాటర్లు రెండవ సెంచరీ రికార్డును అందుకుంటారా చేస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా ఒక టాలెంటెడ్ ప్లేయర్ పేరు ఇప్పుడు మారుమోగుతోంది.

టీ20 వరల్డ్ కప్‌లో భారత్ తరపున మొట్టమొదటి సెంచరీ సాధించిన రికార్డ్ సురేష్ రైనా పేరిట ఉంది. 2010లో సౌత్ ఆఫ్రికాపై ఆయన ఈ ఘనత సాధించారు. ఇప్పుడు మళ్లీ అదే రైనా, సంజు శాంసన్?పై తన నమ్మకాన్ని ప్రకటించారు. "ఈ వరల్డ్ కప్‌లో సంజు సెంచరీ సాధించే అవకాశం ఉంది. అతను ఓపెనర్‌గా వస్తున్నాడు, పైగా కావాల్సిన టాలెంట్ ఉంది" అని రైనా పేర్కొన్నారు. ఇప్పటికే సౌత్‌ఆఫ్రికా గడ్డపై రెండు సెంచరీలు బాదిన అనుభవం సంజుకు ఉందని, అందుకే ఆ 16 ఏళ్ల కరవును తీరుస్తాడని రైనా బలంగా నమ్ముతున్నారు. ప్రస్తుతం సంజు శాంసన్ ఫామ్ కొంచెం ఆందోళన కలిగిస్తోంది. గత నాలుగు మ్యాచుల్లో అతను చేసిన స్కోర్లు 11, 10, 6, 0, 24 మాత్రమే. అయితే రైనా దీనిపై స్పందిస్తూ "ఫామ్ అనేది తాత్కాలికం, కానీ సంజు క్లాస్ ప్లేయర్. సూర్యకుమార్ యాదవ్ కూడా ఒక ఏడాది పాటు సరిగ్గా ఆడలేదు, కానీ కోచ్ ఆయనను నమ్మారు. సంజు విషయంలో కూడా అదే జరుగుతుంది" అని మద్దతుగా నిలిచారు. ఇంటర్నేషనల్ క్రికెట్‌లో సంజు ఇప్పటివరకు 56 మ్యాచ్‌ల్లో 1072 పరుగులు చేశారు. ఆయన స్ట్రైక్ రేట్ (147.86) కూడా టీ20 ఫార్మాట్‌కు తగ్గట్టుగా అద్భుతంగా ఉంది. వచ్చే వరల్డ్ కప్‌లో సంజు శాంసన్, అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీ20ల్లో ఓపెనర్‌గా రావడం అంటే ఎక్కువ బంతులు ఆడే ఛాన్స్ దక్కుతుంది. అదే జరిగితే సెంచరీ సాధించడం సంజుకు పెద్ద కష్టమేమీ కాదు. ఐపీఎల్‌లో కూడా ఆయన ఎన్నో మెరుపు ఇన్నింగ్స్?లు ఆడాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ లాంటి యంగ్ గన్స్ ఉన్నా, సంజు తన అనుభవంతో ఈసారి హిస్టరీ క్రియేట్ చేస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. పవర్‌ప్లేలో ఆయన బాదే షాట్లు ప్రత్యర్థి టీమ్ కు వణుకు పుట్టించడం ఖాయం. వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సంజుకు తన ఫామ్‌ను నిరూపించుకోవడానికి జనవరి 31న న్యూజిలాండ్‌తో జరిగే మ్యాచ్ చాలా ముఖ్యం. ఈ మ్యాచ్‌తో ఆయన మళ్ళీ పాత సంజులా కనిపిస్తే, ఫిబ్రవరి 7న అమెరికాతో జరిగే మొదటి వరల్డ్ కప్ మ్యాచ్‌కు ఆత్మవిశ్వాసంతో వెళ్లొచ్చు. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న టీమ్ ఇండియాకు ఓపెనర్లు ఇచ్చే ఆరంభమే కీలకం కానుంది. రైనా చెప్పినట్లుగా సంజు సెంచరీ కొడితే, అది కేవలం అతనికే కాదు, మొత్తం టీమ్ ఇండియాకు పెద్ద బూస్ట్ అవుతుంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు లేని మొదటి టీ20 వరల్డ్ కప్ ఇది. అందుకే యంగ్ ప్లేయర్లపై బాధ్యత ఎక్కువగా ఉంది. 2010 నుండి ఇప్పటివరకు జరిగిన అన్ని వరల్డ్ కప్‌ల్లో మన బ్యాటర్లు 80లు, 90లు దాటినా సెంచరీ వరకు వెళ్లలేకపోయారు. ఇప్పుడున్న అగ్రెసివ్ క్రికెట్ ట్రెండ్‌లో సంజు శాంసన్ ఆ అడ్డంకిని దాటగలడని విశ్లేషకులు భావిస్తున్నారు. సంజుకు ఉన్న క్లీన్ హిట్టింగ్ సామర్థ్యం, స్టేడియం ఏ మూలకైనా సిక్సర్లు కొట్టగలిగే టాలెంట్ అతన్ని ఈ రేసులో ముందంజలో ఉంచింది.




# త్వరలో అంటార్కిటికాలో 'వారణాసి' షూటింగ్



రాజమౌళి–మహేష్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా షూటింగ్ కొనసాగుతోంది. హైదరాబాద్, ఒరిస్సా తర్వాత దేశంలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే ఈ సినిమాలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను షూట్ చేశారు. తాజాగా చిత్ర యూనిట్ అంటార్కిటికాకు వెళ్లనుంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా వేసిన వారణాసి సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. ఫిబ్రవరి మూడో వారం వరకు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. 'వారణాసి'ని ప్రత్యేకంగా నిలబెట్టే అంశాన్ని తదుపరి షెడ్యూల్‌గా అంటార్కిటికాలో షూటింగ్ చేయటానికి చిత్ర యూనిట్ ప్రణాళిక రూపొందించింది. ప్రపంచంలోనే అత్యంత ప్రతికూల వాతావరణం ఉన్న ఖండమైన అంటార్కిటికాలో షుటింగ్ అంటే మామూలు విషయం కాదు. తీవ్రమైన చలి, మంచు తుపాన్లు, కఠినమైన పరిస్థితుల్లో సినిమా షుటింగ్ నిర్వహించడానికి అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, ముందస్తు ప్రణాళిక అవసరం. ఈ సవాళ్లన్నింటినీ ఎదుర్కొనేందుకు 'వారణాసి' చిత్ర బృందం సిద్ధమవుతోంది. అక్కడ షుటింగ్ జరుపుకునే తొలి భారతీయ చిత్రంగా 'వారణాసి' చరిత్ర సృష్టించనుండగా, ప్రపంచ వ్యాప్తంగా అంటార్కిటికాలో షుటింగ్ చేసిన ఐదో చిత్రంగా నిలవనుందని సమాచారం. ఈ సినిమాలో మహేష్‌బాబు సరసన ప్రియాంక చోప్రా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా కనిపించనున్నారు. 'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి చిత్రాలతో గ్లోబల్ గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళి, మహేష్‌బాబుతో చేయటం ద్వారా దేశవ్యాప్తంగా కాదు... ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. వచ్చే ఏడాది వేసవికి ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉన్నట్లుగా సమాచారం.

## ఫిబ్రవరి 4 నుంచి ఓటీటీలోకి రానున్న

# 'నారీ నారీ నడుమ మురారి'



సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై మంచి విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ 'నారీ నారీ నడుమ మురారి' మూవీ ఓటీటీ విడుదలకు మూహూర్తం ఖరారైంది. ఈ మూవీ ఫిబ్రవరి 4 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీ భాషల్లోనూ ప్రేక్షకులకు అందుబాటులోకి రానున్నట్లు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. జనవరి 14న సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ మూవీ ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరు అమ్మాయిల మధ్య చిక్కుకున్న యువకుడిగా శర్వానంద్ నటన ఆకట్టుకోగా, హీరోయిన్లుగా సాక్షి వైద్య, సంయుక్త తమ పాత్రల్లో మెప్పించారు. నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమదైన శైలిలో కామెడీతో అలరించారు. దర్శకుడు రామ్ అబ్బరాజు వినోదాత్మక కథలను తెరకెక్కించడంలో తన ప్రత్యేకతను మరోసారి నిరూపించారు. కథ విషయానికి వస్తే... బీటెక్ పూర్తి చేసి ఆర్కిటెక్ట్‌గా పనిచేస్తున్న గౌతమ్ (శర్వానంద్) నిత్య (సాక్షి వైద్య)తో ప్రేమలో పడతారు. ఇరు కుటుంబాలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలని భావించిన గౌతమ్‌కు నిత్య తండ్రి రామలింగం (సంపత్ రాజ్) మొదట అడ్డుపడతాడు. ఆ తర్వాత ఒక షరతుతో పెళ్లికి అంగీకరిస్తాడు. అయితే పెళ్లి రిజిస్టర్ ఆఫీస్‌లో జరగాలని షరతు విధిస్తారు. తప్పనిసరి పరిస్థితిల్లో దీనికి అంగీకరించిన గౌతమ్‌కు దరఖాస్తు చేసిన తర్వాత ఓ అనుకోని చిక్కు ఎదురవుతుంది.

# రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాను ఇబ్బందులకు గురిచేస్తున్నారు: నటుడు విజయ్



నటించిన 'జన నాయగన్' చిత్రం విడుదల ఆలస్యం కావడంపై నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్పందించారు. తాను రాజకీయాల్లోకి రావడం వల్లే తన సినిమాను ఇలా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, తన కారణంగా నిర్మాతకు నష్టం జరుగుతోందని అన్నారు. తన నిర్మాతల గురించి ఆలోచిస్తే బాధగా ఉందని అన్నారు. రాజకీయ రంగంలోకి వచ్చేటప్పుడు వీటన్నింటికి సిద్ధపడ్డానని ఆయన పేర్కొన్నారు. తన సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించానని అన్నారు. వాస్తవానికి ఈ చిత్రం డిసెంబర్ 9న విడుదల కావాల్సింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలికంగా స్టే విధించగా, నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన సుప్రీంకోర్టు, మద్రాస్ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈ నెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసిన డివిజన్ బెంచ్, దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.




Edited, Printed, Published & Owned by LEKKALA SREENU and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at Guddapuvalasa Ramani, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082